తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :245 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 18 బుధవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
97050 43131 | 99484 62690




## ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక
# విప్లవాత్మక మార్పులు

- ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం
- ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదు
- భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత పరీక్షలు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తాం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్‌టీఏ 2025 నుంచి ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి నీట్-యూజీ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహించాలా లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలా అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా 2025లో పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కొత్తగా 10 పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. "ఎన్‌టీఏ కేవలం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్ పరీక్షల నిర్వహణకే పరిమితం అవుతుంది. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించబోదు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-యూజీని ఏడాదికి ఒకసారి నిర్వహిస్తాం. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉందని నిర్ధరించడానికి ఎన్‌టీఏ పనితీరులో అనేక మార్పులు ఉంటాయి" అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం, ఇతర అవాంతరాల కారణంగా పలు పరీక్షలు రద్దవ్వడం వల్ల ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఉన్నత స్థాయి ప్యానెల్ సిఫార్సు మేరకు తాజాగా సంస్కరణలు తీసుకొచ్చింది. ఎన్‌టీఏను కేవలం ప్రవేశ పరీక్షల నిర్వహణకే పరిమితం చేసింది.

● లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు ● బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ● 129వ రాజ్యాంగ సవరణ ద్వారా సభలోకి బిల్లు ● ఓటింగ్ కోరిన విపక్ష సభ్యులు ● స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ ● అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓటు ● బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమోదం ● తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు ● రాజ్యాంగ విధ్వంసం అంటూ ఆందోళన ● రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనన్న టీఎంసీ

## ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు
# లోక్‌సభ అనుమతి




**న్యూఢిల్లీ, డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

కేంద్ర మంత్రి, తెలుగు దేశం పార్టీ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. జాతి నిర్మాణానికి ఈ బిల్లు దోహద పడుతుందని చెప్పారు. కాగా.. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ఎన్నికల సంఘానికి మరిన్ని అధికారాలు ఇచ్చినట్టేనని తెలిపారు. అధికార పక్షానికి సభలో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు లేనప్పుడు ఈ బిల్లును ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రధానంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిం ది. వచ్చే ఏడాది ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ సభ్యులు వ్యతిరేకించడం గమనార్హం. అయితే.. ఎన్డీయే కూటమిలోని జేడీయూ, జేడీఎస్ నాయకులు మౌనంగా ఉన్నారు. ఇక, బీజేపీ సభ్యులు మాత్రం ప్రతిపక్షాల వైఖరిని ఎండగట్టారు. ప్రతి బిల్లును అడ్డుకుంటున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. దీనిపై చర్చ సాగుతుందని..

వివరాలు 2లో

## అవినీతి ఆరోపణలపై కూడా
# చర్చకు రెడీ

ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే



- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా
- రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు
- రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చారు
- రాహుల్ గాంధీ నుంచి కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

వివరాలు 2లో

## రూ.లక్ష కోట్లు అప్పు
# మేము చేయలేదు



- రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము
- గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు
- ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం
- సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం
- ఉచిత కరెంటు ఇస్తున్నామని డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు
- గతంలోని డిస్కం బిల్లులు కూడా మేమే చెల్లిస్తున్నాం
- ప్రతి శాఖలోనూ బకాయిలు ఉంచారు
- శాసనసభలో డిప్యుటీసిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

తెలంగాణ అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చ లో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది.

వివరాలు 2లో

## హైడ్రా ఏర్పాటుకు ముందు
# అనుమతులుంటే సరే

- వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్
- చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు

**హైదరాబాద్,డిసెంబర్17తెలుగు వెలుగు :**



చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే
# ఎంఐఎం ఊరుకోదు

ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు.

వివరాలు 2లో

## ఇళ్లు కూల్చారు సరే...మరీ ఇఎంఐలు
# ఎవరు కడతారు..?

కొద్దిగా మానవత్వాన్ని చాటుకోండి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**



కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్ధిష్టమైన సమాచారం ఉంది.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ-రేస్!

సోమవారం తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి మీడియా చిట్ చాట్ లో ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. తెలంగాణలో ఏ బాంబు పేలుతుందో త్వరలో కేటీఆర్ కు తెలుస్తుందని అనటం. దీని ద్వారా కేటీఆర్ అరెస్టు తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది.ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది.ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.

ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు.. విచారణ సందర్భంగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్తో పాటు నిర్వహించాలని భావించిన సీజన్ 10 ఫార్ములా ఈ-రేస్ కు నాటి రాష్ట్ర కేబినెట్ తో పాటు నాటి సీఎం ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం 'నెక్ట్స్ జెన్ గ్రీన్ కో' అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. ఇంకో రూ.30 కోట్లను 'హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్' ఖర్చు పెట్టింది. సీజన్? 9లో నాటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్ కో (నెక్ట్స్ జెన్), ఫార్ములా ఈ (ఎఫ్ఈఓ) ఉన్నాయి. ఈ సీజన్ లో నాటి రాష్ట్ర ప్రభుత్వం/ హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్ గానే ఉంది. ఫెసిలిటేటర్ గా ఉన్న ప్రభుత్వ పాత్ర.. కేవలం ఏర్పాట్లకు సహకరించడం

మాత్రమే! లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. ఫార్ములా ఈ-రేస్ ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్ గా ఉన్న గ్రీన్ కోను సీజన్ 10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో ఒప్పందం చేసుకున్నారు. ఇక సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్ కు ముందే అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్టోబర్ 2023న రూ.55 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే చెల్లింపులు చేశారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి. కానీ, సీజన్? 10 విషయంలో ఒప్పందం కంటే ముందే ఫండ్స్ చెల్లించే శారు. నిధులు పంపిన 18 రోజులకు అదీ ఎన్నికల కోడ్ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎం డీఏ(రాష్ట్ర ప్రభుత్వం) పై రూ.200 కోట్ల భారం పడింది. న్యాయ వివాదాలు వస్తే లండన్ కోర్టులో తేల్చుకోవాలనే నిబంధన ఉంది. ఎఫ్ఈఓ (ఫార్ములా-ఈ) వ్యక్తులెవరూ సెక్రెటేరియెట్ కు రాలేదు. ముఖాముఖి చర్చలు కూడా జరగలేదు. చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ.55 కోట్లను అప్పటి స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్ చెల్లిం చాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. కాగా, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని.. అప్పటి మంత్రి కేటీఆర్ చెప్తేనే చేశానని అర్వింద్ కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కోసం ఏసీబీకి ఆదేశించింది.

మరోవైపు, ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించిన విషయం తెలిసిందే. ఈ-రేస్కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ-రేస్ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ,

పురపాలక శాఖలో ఇంటర్నల్గా డబ్బు అడ్జస్ట్మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు. ఏదేమైనా ఇవాలో రేపో ..ఎప్పుడైనా కానీ కేటీఆర్ అరెస్టు మాత్రం తప్పదని అర్థమవుతోంది.

# ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు లోక్‌సభ అనుమతి

మొదటి పేజీ తరువాయి

జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని బీజేపీ సభ్యులు తెలిపారు. అయితే.. అసలు సభలో అధికార పక్షానికి బలం లేనప్పుడు.. ఈ బిల్లును తీసుకురావడంలో ఔచిత్యం ఏంటని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. మొత్తంగా లోక్‌సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఓటింగ్?కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్? తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు. "రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చివేస్తుందని, దీనిపై చర్చ జరగాలని" ఆర్ఎస్పీ సభ్యుడు ప్రేమచంద్ర పట్టుబట్టారు."ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారు" అని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటివని విమర్శించారు. కేవలం ఒక వ్యక్తి (మోదీ) కలను నెరవేర్చేందుకే బిల్లు పెట్టారని బెనర్జీ ఆరోపించారు. జమిలి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు చెప్పారు. ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతు తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిల్లుకు మద్దతు తెలపగా, విపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శివసేన ఉద్ధవ్ వర్గం బిల్లును వ్యతిరేకించగా, శిందే వర్గం సభ్యులు మద్దతు తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, ఎంఐఎం, సీపీఎం సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఎన్సీపీ ఎస్పీ సభ్యురాలు సుప్రియా శూలే బిల్లును వ్యతిరేకించారు. టీఆర్ బాలు కోరినట్లు బిల్లును జేపీసీకి పంపించి చర్చకు ముగింపు పలకాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు. సమాఖ్య స్ఫూర్తికి జమిలి బిల్లు విరుద్ధం కాదని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చెప్పారు.

# అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిండని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

## రూ.లక్ష కోట్లు అప్పు
# మేము చేయలేదు

మొదటి పేజీ తరువాయి

ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అందుకొని మాటలకు పదును పెట్టారు. ఏమి మీ భూస్వామ్య రాజ్యం, తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్లు అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

## హైడ్రా ఏర్పాటుకు ముందు
# అనుమతులుంటే సరే

మొదటి పేజీ తరువాయి

చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు? మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే
# ఎంఐఎం ఊరుకోదు

మొదటి పేజీ తరువాయి

ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

## ఇళ్లు కూల్చారు సరే...మరీ ఇంఐలు
# ఎవరు కడతారు..?

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతుందని అన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

# వికలాంగులకు సమాన హక్కులు కల్పించడానికి ప్రభుత్వం కృషి:

**వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు: నిర్మల జగ్గారెడ్డి, టీజీ ఐఐడిసీ చైర్మన్.**

**వికలాంగుల హక్కుల పై అవగాహన కోసమే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం.**

**ఉన్నత స్థాయికి ఎదిగిన వికలాంగులను ఆదర్శంగా తీసుకోవాలి.**

**ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టింది.**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వికలాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

**సంగారెడ్డి,డిసెంబర్ 17:-తెలుగు వెలుగు ప్రతినిధి**

వికలాంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగులు తమకున్న అంగవైకల్యంతో కుంగిపోవద్దన్నారు. ఎంతోమంది వికలాంగులు తమ అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2014లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్ ( %×ఖ్తు ంఱఅఅస్ట్రఘ్ఘుశ్రీ. ×ూా%) ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తన బ్యాచ్ కు చెందిన అజయ్ ఆరోరా 100 శాతం అందత్వంతో పంజాబ్ కేడర్ లో ఐఏఎస్ సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. అతను ప్రస్తుతం పంజాబ్లో క్యాడర్ ఐఏఎస్ గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంతోమంది ఫారిన్ సర్వీస్ లో కూడా తమ బ్యాచ్ లో వికలాంగులు ఎంపికైనట్లు తెలిపారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని వికలాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు వికలాంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టీజీఐఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ... వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. వికలాంగులు దేవుడు ఇచ్చిన అంగవైకల్యానికి చూసి బాధపడొద్దని ,అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాలలో నైపుణ్యం సాధించి వికలాంగులు ముందుకెళ్లాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ఉద్యోగాల మంజూరిలో వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగులు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ ... అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోకి వికలాంగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా రాంపులు ఏర్పాటు చేయాలని వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. దివ్యంగులకు ఉచిత న్యాయ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయవచ్చని తెలిపారు . అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులందరికీ చట్టపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి దిగాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు),మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు , వివిధ దివ్యాంగు సంఘాల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి,, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి , తదితరులు పాల్గొన్నారు.





# జీతాలు ఇవ్వాలని కల్హేర్ పోలీస్ స్టేషన్ లో నిరసనకు దిగిన జిపి కార్మికులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 17**

జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేయడంతో కల్హేర్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసనకు దిగిన గ్రామపంచాయతీ కార్మికులు ఈ సందర్భంగా సిఐటియు కల్హేర్ మండల నాయకులు సాయిల్ మాట్లాడుతూ జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు వెళుతున్న క్రమంలో అక్రమంగా అరెస్టు చేయడంతో కల్హేర్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన చేయడం జరిగింది కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మాకు నెల నెల జీతాలు ఇవ్వాలని నెల జీతాలు రాక బయట అప్పులు చేయాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అరెస్టులు చేయడం కాదు ఇందులో ఉన్న జీతాలు ఇవ్వాలని వారు అన్నారు నెలకు డబ్బులు సరుకులు ఇవ్వడం లేదని అన్నారు జీతాలు సరిపోవడం లేదని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం 18 వేల రూపాయలు పెంచాలని ఉన్న పెంచిన వెయ్యి రూపాయలు కూడా ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాయిలు ఎల్లప్ప పోచయ్య భూమయ్య బాగయ్య భర్తయ్య మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు



# యూత్ కాంగ్రెస్ నాయకులు విఠల్ రెడ్డి నీ పరామర్శించిన

**పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 17**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు విఠల్ రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి విఠల్ రెడ్డి గారికి మనో ధైర్యంగా ఉండాలని తెలిపిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి .వారితో పాటు కార్యక్రమంలో జైవంత్ తాజా మాజీ సర్పంచ్.బాలిరెడ్డి.ప్రకాష్ పాటిల్ వెంకట్ రెడ్డి .బాబు రావ్ పాటిల్.సంజీవ్. హన్మంత్ రావ్ . గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర హ్యాచరీస్ లో నాకు ఉత్తమ రైతుగా అవార్డు తీసుకోవడం సంతోషకరమైన విషయం- తిమ్మాపూర్ భాగ్య

**తెలుగు వెలుగు నాగల గిద్ద - నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 17**

వెంకటేశ్వర హ్యాచరీస్ ప్రవేట్ లిమిటెడ్ అనే సంస్థ జహీరాబాద్ లో నారాయణఖేడ్ లైన్లోని మద్వార్ గ్రామం లో పౌల్ట్రీ ఫార్మ్ ఎఫ్ సి ఆర్ 1.48 జి సి 12.22 రావడంతో కొళ్ళ ఫారం రైతు తిమ్మాపూర్ భాగ్య భర్త అంజయ్య గారికి బెస్ట్ ఫారం రైతుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఇట్టి బహుమతి తీసుకున్న భాగ్య గారు పౌల్ట్రీ ఫార్మ్ మేనేజర్ గారికి మరియు వెంకటేశ్వర హ్యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు మరియు మేనేజర్ రాములు గారికి లైన్ ఫీల్డ్ ఆఫీసర్ రాథోడ్ సంతోష్ జాదవ్ సతీష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తపరచటం జరిగింది ఈ కార్యక్రమంలో సహచర రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది



# సర్పంచ్ ఎన్నికలకు ముందే తడ్కల్ ను ప్రత్యేక మండలంగా ప్రకటించాలి:

**యువనాయకుడు రాజ్ కుమార్ పాటిల్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 17**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని తడ్కల్ గ్రామాన్ని వెంటనే రాబోయే సర్పంచ్ ఎన్నికలకు ముందే తడ్కల్ ను ప్రత్యేక మండలం గా ప్రకటించాలని మండల సాధన సమితి సభ్యులు రాజ్ కుమార్ పాటిల్ అన్నారు. మంగళవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ తడ్కల్ ను మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా తడ్కల్ పరిసర ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చి 14 గ్రామాలతో కూడిన తడ్కల్ ను ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 17:**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి సేవలు,ఆన్ లైన్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని,డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంతమంది డెలివరీలు అయ్యారని,ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# రైతులకు సంకెళ్ళా...?

**-ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలి..**

**-ప్రగతి నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు - నేతలు.**

**నిజాంపేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) డిసెంబర్ 17**

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలలో భాగంగా ఈ రోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ,కార్పొరేటర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,లగచర్ల రైతుల గోసలు వినతిపత్రం రూపంలో సమర్పించి నిరసన తెలియచేసారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో వారిని ఇబ్బందులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపడం అన్యాయం అన్నారు.ప్రభుత్వం రైతుల పట్ల ఒక నియంతలా వ్యవహరిస్తుంది. గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ సంఘటనలు మళ్లీ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రములో ఎక్కడ పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తక్షణమే లగచర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం కంటే కూడా ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా అధ్యక్షులు, యువజన విభాగ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, ఉద్యమకారులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# రైతన్నలకు బేడీల చందానగర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనువింపు కలిగించాలని శేరి లింగంపల్లి నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు వాల హరీష్, మిద్దెల మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ కి వినతి పత్రం అందజేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ రెండు లక్షల వారికి మాఫీ చేస్తామని కనీసం 20 శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు అదేవిధంగా రైతుబంధు కూడా సంవత్సరం పాటు రైతులకు వెయ్యలేదని ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు లగ చర్ల గ్రామ రైతులను బెదిరించి వారి వద్ద నుండి బలవంతంగా భూములను లాక్కుని ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు రైతులు తాము భూములు ఇచ్చే ప్రసక్తి లేదని తిరగబడితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైళ్ళల్లో నిర్బంధించి చేతులకు బేడీలు వేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని జైల్లో పెట్టిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ యాదవ్ ,బాబు మోహన్ మల్లేష్, గోపాల్, శ్రీనివాస్, రామకృష్ణ గౌడ్ సలీం జమీర్ మల్లేష్ యాదవ్ ఉపేందర్ ప్రకాష్ రాజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



## రేవంత్ కు షాక్.మెడికల్ పీజీ అభ్యర్థులకు

# హైకోర్టులో ఊరట..!!

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి షాక్ తగిలింది మెడికల్ పీజీ అభ్యర్థులకు హైకోర్టులో కీలక ప్రకటన చేసింది. దీంతో మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది.ఎంబీబీఎస్, బీడీఎస్ తెలంగాణ లో చదివిన వాళ్ళను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు వెల్లడించింది.ఈ మేరకు ప్రభుత్వ జీఓ ను నిలుపుదల చేసింది హైకోర్టు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి షాక్ తగిలింది. ఇక మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించడంతో.. విద్యార్థులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే%ా% ఎంబీబీఎస్, బీడీఎస్ తెలంగాణ లో చదివిన వాళ్ళను స్థానికులుగా పరిగణించకూడదని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో తీసుకొచ్చింది. అయితే.. దీనిపై హైకోర్టు కీలక తీర్పు ఇవ్వడం జరిగింది.మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరటఎంబీబీఎస్, బీడీఎస్ తెలంగాణ లో చదివిన వాళ్ళను స్థానికులుగా పరిగణించాలన్న హైకోర్టుప్రభుత్వ జీఓ ను నిలుపుదల చేసిన హైకోర్టు.




## భద్రత ప్రమాణాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు: జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 17**

ఆసిఫాబాద్ : రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేఅన్నారు. నెలవారి జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు పాల్గొన్నారు. నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి అడిగి తెలుసుకుని వాటికి గల కారణాలను విశ్లేషించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలలో సాధారణంగా వాహనాలు ఒకదానినొకటి గాని, లేదా రహదారి మీద నడిచే పాదాచారుల్ని లేదా జంతువుల్ని ఢీకొట్టడం ద్వారా జరుగతాయి. రహదారి ప్రమాదాల వలన రహదారి మీద ప్రయాణించే ప్రయాణికులకు, జంతువులుకు గాయాలు, కొన్ని సందర్భాలలో మరణాలు సంభవిస్తాయి. వాహనాలకు నష్టం జరుగు సందర్భాలు ఉంటాయి. పరిమితికి మించి వాహనాన్ని నడిపితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించాలని సూచించారు.



## మరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ఇచ్చిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేవరకు పోరాటంలికెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కలెక్టరేట్ ఏవో కు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన దళితులులిమరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు ఈరోజు నాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ దళితులు కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ 2023 లో మరియాంపూర్ గ్రామ 50 మంది దళిత కుటుంబాలకు సర్వే నంబర్ 51 లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చింది. పండ్ల చెట్లను పెంచి వచ్చిన పండ్లు అమ్ముకొని స్వశక్తితో బతకాలని డిడిఎస్ స్వచ్ఛంద సంస్థ దళిత మహిళలను చైతన్యపరిచి వారి అభివృద్ధి కావాలని ఆశించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినారు. కానీ భూమి మీద దళితులకు ఎటువంటి హక్కు కల్పించలేదు అధికారులు కనీసం పహానిలో సైతం పేర్లు నమోదు చేయలేదని చెప్పారు కొంతమంది పెత్తందారులు చెట్లను నరికేసి దళితుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని అన్నారు నిరుపేద దళితులైన వీరికి వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో కొన్ని గ్రామాలలో ఇదే పథకాన్ని అమలు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు కానీ మరియాంపూర్ దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదు మరియాంపూర్ దళితులకు న్యాయం జరిగే వరకు అండగా కెవిపిఎస్ ఉంటుందని అన్నారు..గ్రామ దళిత రైతులు చంద్రమ్మ సత్తెమ్మ భీమన్న తదితరులు పాల్గొన్నారు






# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఅర్ఎస్ నాయకులు....

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు ప్రతినిధి )**

రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారి ఆదేశాలనుసారం.. లగచర్ల రైతులపై ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు....రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు... రైతులకు బేడీల.. సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు... మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి గారు మాట్లాడుతూ... లగచర్ల గిరిజన రైతులు రెక్కల కష్టం చేసుకొని బతికిన భూములను ఫార్మా సిటీ పేరుతో భూములను తీసుకోవాలని చూస్తే వద్దు అని అధికారులను అడ్డుకున్నందుకు రైతులను జైలు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది ... రైతు వ్యతిరేకి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...నెల రోజుల నుంచి లగచర్ల రైతులను విడుదల చేయాలని వివిధ రకాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం స్పందించకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి అయినా వస్తుంది...కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగం సంకల పెట్టుకొని పార్లమెంట్ లో దేశం అంత తిరుగుతున్నారు... ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా.. రైతుకు స్వేచ్ఛ లేనివిధంగా చేస్తున్నారు...రైతులను ఏడిపిస్తున్నా ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు... రైతులు ఆగ్రహంతో ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం లేదు... డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం..రైతుల ఉసురు పోసుకుంటూ రైతులను నెల రోజుల పాటు జైల్లో వేసి రైతులకు బేడీలు వేసిన ఘనత ఈ ప్రభుత్వానిది...ప్రజా పాలన పేరుతో 6 గ్యారంటీ పేరుతో ప్రజలను మోసం చేసి... హామీలు అమలు చేయకుండా పూట గడుపుతుంది...స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే జరిగి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసి ఉండేది... అదే భయంతో ఇంకా స్థానిక సంస్థల



ఎన్నికలు పెట్టడం లేదు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు... రైతుల యొక్క ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోతుంది...లగచల్ల బాధితులను బేశరథుగా విడుదల చేయాలి... వారిపై కేసులు ఎత్తివేయాలి...ఈ కార్యక్రమంలో మాజీ సీడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కార్యదర్శి నర్సింలు,మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు ,చక్రపాణి, విఠల్ ,%ూాజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి ,కౌన్సిలర్లు విష్ణు అశ్విన్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, రుక్మోదీన్, మోహన్ సింగ్ నాయక్ ,ప్రకాష్, నాయక్ ,నాయకులు కృష్ణ, జీవి శ్రీనివాస్ ,ప్రవీణ్కుమార్ ,సుధాకర్ ,మసూద్ ,శ్రీకాంత్ , ఎర్రోళ్ల చిన్న, నవీన్, మసూద్,

## లక్కీవైన్స్ షాపులో "దొంగల హస్తవాటం షాద్ నగర్ బైపాస్ రోడ్డులో లక్కీ వైన్స్ లో ఘటన

### సీసీ కెమెరాలతో సహా దొంగతనం

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్ బైపాస్ సమీపంలోని "లక్కీ వైన్స్" షాపులో అర్థరాత్రి దొంగలు తమ హస్త వాటాన్ని ప్రదర్శించారు. బాధితుడు వైన్స్ యజమాని కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో వైన్ షాప్ వెనుక నుండి తలుపును గడ్డపారతో పగలగొట్టి లోపలికి వచ్చారని తెలిపారు. పగలగొట్టిన గడ్డపారను అక్కడే వదిలేసి వెళ్లారని, దొంగలించిన మొత్తం 5000 రూపాయలు, విలువైన లిక్కర్ దొంగలించారని దాని విలువ మరో 20వేల రూపాయలు ఉంటుందని అన్నారు. సిసి నిఘా నేత్రాలు ఉన్నప్పటికీను సీసీ నిఘా నేత్రాలను మరియు డివిఆర్ లో ఉండే హార్డ్ డిస్క్ తో సహా ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయాడు..




## రామంతపూర్ బగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది వారు ఈరోజు మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహంగీర్ -గౌరవ అధ్యక్షులు ,స్వామీ -కాలనీ అధ్యక్షులు ,మహేశ్వర్ రెడ్డి -గౌరవ అధ్యక్షులు ,నరసింహ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,నాగేష్ ,రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్ ,శోభన్ ,కాశం గౌస్ బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,నరేష్ ,బోసాని పవన్ ,ప్రశాంత్ గౌడ్ , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,అనంద్ , సాయి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు .....





## కానిస్టేబుళ్ల శిక్షణ త్వరితగతిన పూర్తి చేయాలి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కొత్తగా వచ్చిన కానిస్టేబుళ్లకు త్వరితగతిన శిక్షణ పూర్తి చేయాలని రామగుండం సీపీ శ్రీనివాసులు సంబంధించిన అధికారులకు సూచించారు. బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్ ను ఆయన సోమవారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆర్మడు సిబ్బంది గౌరవ వందన స్వీకరించారు. అనంతరం ఆర్ఐ కార్యాలయాలను పరిశీలించారు. విధుల గురించి ఆర్ ఐలను అడిగి తెలుసుకున్నారు....



## అంతర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన

### జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారులు అందరు కలిసి సంఘంగా ఏర్పడటం సంతోషంగా ఉందని అన్నారు. రిటైర్డ్ అయినా కూడా మీరందరూ పోలీసు ఫ్యామిలేనని, మీ సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని గుర్తు చేస్తూ.. రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని విశ్రాంత ఉద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తరుచూ యోగా వ్యాయామంతో పాటు కార్యాలయంలో ఇండోర్ గేమ్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా, లేదా ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్ నందు చికిత్స అవసరమైన ఎల్లవేళలా సంప్రదించవచ్చు అన్నారు. జిల్లా పోలీసు శాఖ మీకు మీ కుటుంబ సభ్యులకు ఏళ్ల వేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, రిటైర్డ్ పోలీసు ఎంప్లాయ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య, రిటైర్డ్ డియస్పి కిష్టయ్య, విఠల్, మహేష్, ట్రెసరర్ శ్రీనివాస్ రావ్, అఫ్జల్, వినోద్, విజయ్ ప్రకాష్, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధకాండ

ఆపాలి- పోలీసులు ముందస్తు

అరెస్టు చేయడం దుర్మార్గం

సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు

వి ప్రవీణ్ కుమార్

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )




గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను పరిమినెంట్ చేయాలని ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకొని గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.అరెస్ట్ చేసిన గ్రామపంచాయతీ కార్మికులను సదాశివపేట పోలీస్ స్టేషన్లో ఆయన పరుమాసించడం జరిగింది.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికుల సమస్యల కోసం ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమం కి బయలుదేరిన గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ మరియు గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టు చేయడాని %జుxుబ% తీవ్రంగా ఖండిస్తుందని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి దుర్మార్గంగా గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్బంధం ప్రయోగించడం తగదు అని అన్నారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులు కార్మికులకు వేతనాలు పెంచుతానని ప్రభుత్వం హామీ ఇచ్చింది అన్నారు ఆ హామీని అమలు చేయాలని అడుగుతే మధ్య రాత్రి గ్రామపంచాయతీ కార్మికుల ఇండ్ల కెళ్ళి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన వారిని తక్షణ విడుదల చేసి కార్మికులను కు జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ మా సమస్యల పరిష్కారం కోసం శాంతి పూర్వకంగా ఆందోళనలో నిర్వహిస్తే అర్ధరాత్రి నన్ను మా కార్యకర్తలను అరెస్టు చేశారు అని అన్నారు. మేము గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదు . గ్రామాలలో పారిశుధ్య పనులు చేయడం గ్రామ ప్రజలకు సేవ చేయడంలో ముందంజలో ఉన్నాము మా ఆరోగ్యాలు పాడైపోయిన గ్రామ ప్రజల అభివృద్ధి కోసం వాళ్ళ ఆరోగ్యాల బాబు కోసం మేము పనిచేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈఎస్ఐ పీఎఫ్ చట్టపర్తి సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మానేయ ముస్తాక్ మొగులయ్య కుమార్ రవి రాధాకృష్ణ రవీందర్ నర్సింలు సురేష్ శివయ్య రామ గౌడ్, చంద్రయ్య సంగయ్య లక్ష్మి మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ నాయకులు విఠల్ రెడ్డి నీ పరామర్శించిన

పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 17

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు విఠల్ రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి విఠల్ రెడ్డి గారికి మనో ధైర్యంగా ఉండాలని తెలిపిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి .వారితో పాటు కార్యక్రమంలో జైవంత్ తాజా మాజీ సర్పంచ్.బాలిరెడ్డి.ప్రకాష్ పాటిల్ వెంకట్ రెడ్డి .బాబు రావ్ పాటిల్.సంజీవ్. హన్మంత్ రావ్ . గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లిలో చోరీ

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

హాజీపూర్ మండలం వేంపల్లిలో అల్లాడి ఆశాజ్యోతి ఇంట్లో జరిగిన చోరీపై సోమవారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. గత నెల 12న హైదరాబాదులోని శుభకార్యానికి వెళ్లిన ఆశాజ్యోతి ఆదివారం రాత్రి ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉందన్నారు. ఇంట్లోనే బీరువాలో 11.50 తులాల బంగారం, 35 గ్రాముల వెండి ఆభరణాలు కనిపించలేదని పేర్కొన్నారు.



# డిసెంబర్ 17న రాష్ట్రానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..!!

తెలుగు వెలుగు ప్రతినిధి



ఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి నుంచి 5 రోజుల పాటు ఏపీ, తెలంగాణలో పర్యటించను న్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనను వెలువరించింది. రాష్ట్రపతి మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలు దేరుతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టుకు రానున్నారు. ఆ తర్వాత మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొంటారు.అనంతరం సాయంత్రం హైదరాబాద్ చేరుకుంటారు. సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు.18న రాష్ట్రపతి నిలయంలో పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాప నలు చేస్తారు. ఈ నెల 20న సికింద్రాబా ద్లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్లో రాష్ట్రపతి ముర్ముకు అవార్డును అందజేయనున్నారు. అదే రోజు సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్ర ప్రముఖులతో పాటు విద్యావేత్తలకు ఎట్ హోమ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు.

# విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలి.

స్విమ్మింగ్ కు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు

స్విమ్మింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందించిన ...

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, డిసెంబర్ 17:- తెలుగు వెలుగు ప్రతినిధి

జిల్లాకు చెందిన అబ్బుర్ రెహమాన్, అలియా ఫాతిమా అబ్బుల్ నజీర్ ఈనెల 6,7వ తేదీన భూపాలపల్లి లో జరిగిన 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం తన ఛాంబర్ లో వారిని అభినందిస్తూ విద్యార్థులకు మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో స్విమ్మింగ్ పూల్ లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టి ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ , జిల్లా చెందిన అబ్బుర్ రెహమాన్ , అలియా ఫాతిమా జాతీయస్థాయి ఎంపికైనందుకు టీఎన్జీవోస్ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుంటున్నాను అన్నారు. విజయవాడలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనేందుకు వారికి కావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఉంటుందని ఆయన తెలియజేశారు.పిడి,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ స్విమ్మర్స్ ను ప్రతిభావంతులుగా రాణించడానికి చేస్తున్న కృషికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ కాసిమ్ బేగ్ , ఎన్ జి ఓ ఎఫ్ జిల్లా సెక్రెటరీ అమూల్య, టి ఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్,వెంకటరెడ్డి, పిడి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# మాణిక్య ప్రభు రథోత్సవంలో విశ్వ భారతి పాఠశాల విద్యార్థినిలచే కోలాటం

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

మాణిక్య ప్రభు మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి పాటల భజనలతో గాంధీ చౌక్ మీదుగా రథోత్సవం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



# డ్రైవింగ్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి:

సంగారెడ్డి ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా మహిళలకు

డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించిన కలెక్టర్. వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి,డిసెంబర్ 17:-జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

మహిళలు డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం లో ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మోటర్ కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా , హైదరాబాదు మహానగరానికి కూతవేటు దూరంలో ఉందని సంగారెడ్డి నుండి గచ్చిబౌలి, హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలకు సుమారు 45 నిమిషాల్లో వెళ్లే అవకాశం ఉందన్నారు. హైదరాబాదు నుండి సంగారెడ్డికి ,సంగారెడ్డి నుండి హైదరాబాద్ ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు , ఐటి ఉద్యోగులు రోజు రాకపోకలు సాగిస్తుంటారని వీరిలో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులున్నారని , వీరు ఎక్కువగా క్యాబ్లలో ప్రయాణిస్తుంటారని అలాంటి వారికోసం మహిళా క్యాబ్ డ్రైవర్లు ఉంటే భద్రతతో కూడిన ప్రయాణం కొనసాగిస్తున్నామన్న ధీమా తో ఉంటారని ,అలాంటి ఏర్పాట్లు చేయడం కోసం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా జిల్లాలో మహిళలకు కుట్టు శిక్షణ , ఎంబ్రాయిడింగ్, లాంటి ఎన్నో రకాల శిక్షణలు ఇప్పటివరకు ఇచ్చారని, మొట్టమొదటిసారిగా కార్ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించాలని సూచించగానే వెంటనే డ్రైవర్లను ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు డి ఆర్ డి ఏ ద్వారా చేపట్టాలని పిడిని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. తద్వారా తమ కుటుంబాలు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం డిఆర్డిఓ జ్యోతి, ఎస్బిఐ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ మంగా రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






# సంగారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన

కనకదుర్గ ఫుడ్ కోర్ట్ ను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన

పులిమామిడి రాజు

( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్డు నందు నూతనంగా ప్రారంభించినటువంటి కనకదుర్గ ఫుడ్ కోర్ట్ వారి ఆహ్వాన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సందర్శించి మేనేజింగ్ డైరెక్టర్స్ అయిన పెరుమాళ్ళ పవన్, రాకేష్ రాగూర్లకు శుభాభివందనాలు తెలియ జేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజల ఆకలిని తీర్చే నిత్యావసరమైనటువంటి మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలని వారికి సూచించారు. ఇట్టి ఫుడ్ కోర్టులో చక్కటి టిఫిన్స్, గోలి సోడా, కాఫీ, చాయ్ వంటి పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఇంత చక్కటి అవకాశాన్ని సంగారెడ్డి ప్రజలు ఉపయోగించుకోవాలని పులిమామిడి రాజు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, రమేష్ ఠాకూర్, ఆరూర్ అంజన్న, రాములు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలి.

మండల విద్యాధికారి యన్. శంకర్ మండలం సదాశివపేట్

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదశివపేట )

ప్రాథమికోన్నత పాఠశాల కంబాలపల్లి మరియు ప్రాథమికోన్నత పాఠశాల రెజింతల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటు పరిశుభ్రమైన భోజనం అందించాలని, విద్యార్థులందరూ పరిశుభ్రంగా ఉండే విధంగా విద్యార్థులకు సూచించాలని ఉపాధ్యాయులను తెలిపారు, పాఠశాలలోని పరిసరాలను మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బజాక్, సాయిలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## కంగ్టి మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆలూరే మహానంద కు అవార్డు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 17**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆలూరే మహానంద ( దివ్యాంగురాలు ) కు మంగళవారం రోజున సంగారెడ్డిలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గారు మహానంద కు మెమోంటో, ప్రశంస పత్రం సమర్పించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆమె ను అభినందించి ప్రశంశించారు. కంగ్టి మండలంలో దివ్యాంగుల కోసం చేస్తున్న కృషి ని గుర్తించి, అవార్డు ఇవ్వడం నాకెంతో ఆనందం గా ఉందని ఆలూరే మహానంద తెలిపారు.



## నిబంధనలను ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాల సెయింట్ ఆన్స్ కు షోకాస్ నోటీసులు

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

మండల విద్యాధికారి సదాశివపేట సదాశివపేట పట్టణంలో గల సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రభుత్వానిబంధలకు విరుద్ధంగా శ్రీ చైతన్యాన్ని అనే బోర్డు పెట్టి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తప్పుదారి పట్టిస్తున్న పాఠశాల పై మండల విద్యాధికారి %చీ% శంకర్ గారు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు, అందుకే తల్లిదండ్రులు విద్యార్థులను అడ్మిషన్ చేసే ముందు పాఠశాల యొక్క వివరాలు తెలుసుకొని జాయిన్ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ ఏ ప్రైవేట్ పాఠశాల అయిన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.



## డ్రైనేజీ నిర్మాణము త్రాగునీటి పైపు లైన్ గురించి కమిషనర్ కు వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 17:**

రాయికల్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు ప్రస్తుత మున్సిపాల్ ఆఫీసు సమీపంలోని జగిత్యాల మెయిన్ రోడ్డును ఆనుకుని. గ్రానైట్.మార్బుల్ దుకాణము పక్క దారిలో మురుగునీరు వెళ్ళుటకు కచ్చా డ్రైనేజి ఉండడం వలన, మురుగునీరు ప్రవహించక పోవడం వల్ల దుర్వాసనతో, దోమల బెడద తో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నామని, కాలనీకి నూతన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని,దానితో పాటు త్రాగునీటి పైప్ లైన్ సౌకర్యం కూడా కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ కు చెందిన కొట్టూరి వెంకట రవీందర్,సత్తయ్య,రహీం,ముచ్చర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 17**

ఆసిఫాబాద్: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం రోజు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఎమ్మెల్యే కోవా లక్ష్మి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. లాగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## లగచర్ల రైతులను అతి కిరాతంగా అరెస్ట్ చేసి,జైల్లో నిర్బంధించినకొడంగల్ లగచర్ల ఘటన పై గా నిరసన భాగంగా అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసిన టీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 17**

**తెలుగు వెలుగు న్యూస్**



వనపర్తి కొడంగల్ లగచర్ల రైతులను అతికిరాతంగా అరెస్ట్ చేసి, జైల్లో నిర్బంధించిన,హింసలకు గురిచేసి, గుండె జబ్బు వచ్చిన కూడా,గిరిజన రైతును అతి కిరాతంగా ఒక ఉగ్రవాది వలే, చేతులకు బేడీలు వేసుకొని లగచర్ల రైతును నిర్బంధానికి గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హక్కుల కోసం పోరాడి సాధించిన హక్కులను కాలరాస్తున్నారు అంటూ, దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ, ప్రజాస్వామ్య దేశంలో రైతులు ఎవరి భూములను వాళ్లు కాపాడుకొనుటకు హక్కు కల్పించాలికానీ,హక్కులను కాలరాస్తూ లగచర్ల గ్రామ గిరిజన రైతుల భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత బంధువుల కోసం ఫార్మాసిటీ నిర్మించి కోట్ల రూపాయలు సంపాదించుకొనుటకు వేసిన పథకం ఈ లగచర్ల రైతుల భూములను లాక్కోవడం దుర్మార్గమైన చర్య అతి కిరాతకంగా హత్య చేసిన హంతకులను 24 గంటల్లోనే బెయిల్ పై బయటికి పంపిస్తున్నారు. మరి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అతి కిరాతకంగా 35 రోజులపాటు జైల్లో ఉంచి నిర్బంధించిన చిత్ర హింసలకు గురి చేస్తున్నారు ఇదెక్కడి ప్రజా పాలన ? దుర్మార్గపు పాలన అని నిరసిస్తూ, మంగళవారం రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం వనపర్తి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పలుసరమేష్ గౌడ్ అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు, అంబేద్కర్ చౌరస్తా నందు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ అధ్యక్షులు బి లక్ష్మయ్య, మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,పార్టీ ఉపాధ్యక్షులు నీల స్వామి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, శాంతి రమేష్ నాయక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, టిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు చిట్యాల రాము, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూగురు మురళి సాగర్, టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి ప్రేమ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు, చంద్రశేఖర్ నాయక్, జాత్రు నాయక్,రవి నాయక్, బాబు నాయక్, జయరాములు నాయక్,టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సదుర్ల రమేష్ బాబు, రైతు



నాయకులు పేట తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యుగంధర్ రెడ్డి డాక్టర్ దానేలు, పార్టీ సీనియర్ నాయకులు నందిమల్ల రమేష్, టిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి నక్క మహేష్, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఏకే పాషా, మహమ్మద్ ఆరిఫ్ బాషా,ఎస్కే ఖయ్యూం, మహమ్మద్ సాదిక్, సయ్యద్ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, ఖాదర్ఖ, రఘు బంగాలే, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్, మంద రాము, సూర్యవంశం రామస్వామి, సూర్యవంశం ముని కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ నాయకులుడేగ మహేశ్వర్ రెడ్డి, లోకాజీరావు, అఖిలేంధర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బాలకృష్ణయ్య, సత్యం గౌడ్, తోట శ్రీను, విజ్జు, ఎన్ రాములు, తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలకు నినాదాలు ఇస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

## ఈనెల 18న రాయికల్ లో మహా పడిపూజ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 16:**

ఈనెల 18న అభినవ శబరిమల గా పిలువబడే రాయికల్ అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు సాయప్ప ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు..ఉదయం గణపతి హెూమం మాతలచే కుంకుమార్చన,లక్ష పుష్పార్చన,అనంతరం స్వాములకు,భక్తులకు భిక్ష ఉంటుందని,సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ, అనంతరం అల్పాహారం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు.



## లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 17:**

లగచర్ల రైతులపై అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ లగచర్ల అమాయక రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసు నమోదు చేసి బేడీలతో జైల్లో పెట్టడం నిరంకుశంగా వ్యవరించడం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే పరిస్థితులు ఇలా ఉంటే రైతులకు ఇంకా దిక్కెవ్వరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి అనేక ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని అన్నారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండుగ రవికుమార్, చందాపూర్ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, మాయని వీరేందర్, యాదగిరి, ఇబ్రహీం, మధు, ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల చంద్రశేఖర్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 17**



:తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన జక్కుల చంద్రశేఖర్ మంగళవారం రోజు హైదరాబాద్ లోని హరిహర కళాభవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు.తెలంగాణ పద్మశాలి సంఘ అభ్యున్నతికి , సమాజహిత కార్యక్రమాలు చేస్తున్న కృషిని గుర్తించి కార్యదర్శి బాధ్యతలు అందచేసిన వారికి,నియామకానికి సహకరించిన టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్, రాష్ట్ర సంఘ గౌరవ సలహాదారులు భోగ వెంకటేశ్వర్లు ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.వీరు మాట్లాడుతూ పద్మశాలి అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పద్మశాలి సంఘ రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల చంద్ర శేఖర్ నియామకం పట్ల జగిత్యాల జిల్లా ప్రాంత పద్మశాలి బాంధవులు,భూపతిపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

### టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

దివ్యంగుల కు ఇందిరమ్మ ఇళ్ల ఇప్పించడానికి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ గారి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తాం అన్నారు %ట+××జ% ద్వారా ఏర్పడే పరిశ్రమలలో దివ్యంగులకు ఉద్యోగుల ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడతానని తెలిపారు దివ్యంగులను చిన్నచూపు చూడోదని వారికి సరైన గౌరవం ఇవ్వాలని ప్రపంచంలో ఎంతోమంది దివ్యంగుల చాలా రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని మెరుకుడా ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు మన జిల్లాలో జరిగిన దివ్యంగుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.






# సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి తిమింగళం

## ఈ అవినీతి తిమింగలం ఆర్ ఐ వన్ ట్రాన్స్ఫర్ ఎప్పుడు అని ప్రజల నుండి వస్తున్న డిమాండ్..!

**అవినీతి సామ్రాజ్యం స్థాపించిన ఆర్ఐ వన్..చీమను సంకనా పెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆర్ఐ వన్..!**

**పరిధిని చేరిపేసి అవినీతి తన పరిధిలోనికి రాకపోయినా ఉసిరికాయల పల్లి రెవిన్యూ పరిధిలో ఓ ల్యాండ్ సెటిల్మెంట్..!**

**బానోత్ శ్యాంప్రసాద్ సింగ్ రావాల్సిన ఈ స్థానంలో రాకుండా తన పలుకుబడితో నిలువరింపు..!**

**తనకు వచ్చిన ట్రాన్స్ఫర్లో ఎందుకు వెళ్లలేదు ఆర్ఐ ఇక్కడ డబ్బు సామ్రాజ్య స్థాపన చేసిండు కాబట్టి ?**

**గిరిజన ప్రజల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకొని ఆర్థికంగా బలిష్టంగా ఉన్నా గిరిజనేతరులతో చేతులు కలిపి ఆఫీస్ ఆన్ డ్యూటీలో ఆఫీస్లో ఉండాల్సిన సమయాల్లో బయట ల్యాండ్ సెట్టిల్మెంట్లు..!**

**రస బస లో కూర్చొని రస బస మాటలు...?**

**(మంచిర్యాల జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఖమ్మం జిల్లా సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో కాసుల వర్షం కురుస్తుంది, అవినీతి తుఫాన్ చెలరేగుతుంది. ప్రజలకు హక్కుగా జరగాల్సిన ఏ పనికైనా ఓ రేటు ఫిక్స్ చేశారు అక్కడి గిర్దావర్ వన్. ఆయన ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతున్న పరిస్థితులు ఉన్నాయి.తమ గోస ఎక్కడ ఎవరికీ చెప్పుకోవాలో తెలియని సామాన్య ప్రజానీకం తప్పకుండ ఆయన రేటు ఫిక్స్ చేసిన విధంగా డబ్బులు సమర్పించుకొని మాట మాట్లాడకుండా తమ పనులు చేంచుకోవాల్సిన పరిస్థితి దాపారించింది. తన అవినీతి అక్రమాలు వెలికి రాకుండా ఆపరేటర్ పేరుతో ఓ చీమను పురమాఇంచుకొని సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.ఈ అవినీతి చీమ సారు ఎలా చెబితే అలా వింటూ ప్రజల దగ్గర ప్రతి పనికి ఇంత అని వసూలు చేస్తుంది. అసలు ఈ చీమకు తాసిల్దార్ ఆఫీస్లో పనేంటి ఎవరు ఇతను ప్రభుత్వ ఉద్యోగి కాదు కాంట్రాక్టు ఉద్యోగి కాదు ఇతను ఆర్ఐ వన్ అపాయింట్మెంట్ చేసిన స్పెషల్ కరప్షన్ ఆఫీసర్.ఈ చీమనే మొత్తం తంతు నడించేది రేట్లు ఫిక్స్ చేసేది మాత్రం ఇతన్ని అపాయింట్మెంట్ చేసిన ఆర్ఐ వన్ గారు పిట్ట కొంచం కూత ఘనం అన్నట్టు అస్సలు తాసిల్దార్ ఆఫీస్ లో ప్యూన్ కూడ కానీ ఎటువంటి పాత్ర లేని ఈ చీమ ఆర్ఐ వన్ ఇచ్చిన అధికారంతో దొరికినంత దొచి గురు దక్షిణం ఆర్ఐ వారి ఋణం తీర్చుకుంటూ నమ్మిన బంటూలా ఉంటుంది చీమ. అందుకే ఆర్ఐ వన్ వారికి అస్సలు చేతికి మట్టి అంతకుండానే సులభంగా పని అయిపోతుంది.

**ఆర్ఐ వన్ సాబ్ వారు నీతి నిజాయితీ పరుడివే అయితే వచ్చిన ట్రాన్స్ఫర్ ఆర్డర్ ప్రకారం ఎందుకు పోలేదు..?**

ఆర్ఐ వన్ సాబ్ నువ్వు నీతి నిజాయితీ పరుడివే అయితే వచ్చిన ట్రాన్స్ఫర్ ఆర్డర్ ప్రకారం ఎందుకు పోలేదు ప్రజలు ప్రశ్నలు కురిపిస్తున్నారు.మీకు తేదీ 06డిసెంబర్2024 న పోస్టింగ్ ఆర్డర్ వచ్చింది.ఇక్కడి నుండి కూసుమంచి తాసిల్దార్ ఆఫీస్కు అలాగే ఇక్కడికి రావాల్సిన మి రిలీవర్ బానోత్ శ్యాంప్రసాద్ సింగ్ ఇక్కడ మి బాధ్యతలు తీసుకోవాల్సి ఉండగా మీరు మి అధికార బలంతో మిరు స్థాపించిన సింగరేణి అవినీతి సామ్రాజ్యం కూలిపోతుంది. మళ్ళీ కూసుమంచి వెళ్ళిపోతే ఈ అవకాశం అక్కడ ఉండదు అనే ఆలోచనతో మీరు పోకుండా మికు రావాల్సిన రిలీవర్ ను ఇక్కడికి రానివ్వకుండా అడ్డుకున్న సంగతి సింగరేణి మండలం మొత్తానికి తెలిసిన ఓపెన్ సీక్రెట్.ఇక మి పనితనం గురించి జనాలు చర్చోప చర్చలుగా మాట్లాడుకుంటున్నారు.తమరు ఇక్కడ పోస్టింగ్ వచ్చిన నాటి నుండి లక్షల రూపాయలు అవినీతి అక్రమ సంపాదన కూడ బెట్టారని, గిరిజన చట్టాల్ని మి చుట్టాలుగా మార్చుకొని గిరిజన భూముల్ని గిరిజనేతరులకు అప్పనంగా కట్టబెట్టారని,అవినీతి సామ్రాజ్య స్థాపన చేసారని ఓ చీమని అడ్డం పెట్టుకొని అడ్డగోలు లూటికి పాల్పడుతున్నారని ఇలా ప్రజల నుండి వస్తున్న వివరణ. ఇకపోతే గిరిజన తెగకు చెందిన శ్యామ్ ప్రసాద్ ఇక్కడికి వస్తే గిరిజన భూములను గిరిజనేతరులకు పట్టాలు చెయ్యడం కుదరదు కాబట్టి తమకు తెలిసిన గిరిజనేతర నాయకులను అడ్డం పెట్టుకొని పెద్ద వారితో మాట్లాడించి మి ట్రాన్స్ఫర్ ఆర్డర్ ముందుకు సాగకుండా శ్యాం ప్రసాద్ ని అక్కడే కంటినేసన్ చేపిస్తూ మి అవినీతి సామ్రాజ్యం కులకుండా కాపాడాకోవడం కోసం ఇక్కడే తిష్ట వేశారని వినికిడి.

**ఆర్ఐ వన్ వినీతికి పరిదే లేదు**

అస్సలు ఉసిరికాయల పల్లి రెవిన్యూ పంచాయతీ మి పరిధిలోనిదే కాదు అలాంటిది మీరు ఉసిరికాయల పల్లిలోని ఓ లంబాడా, కోయ తెగలకు చెందిన 14 ఎకరాల ల్యాండ్ ఇస్యు కోర్టు పరిధిలో ఉన్నా దానిలో ఆర్ఐ టు పరిధిలో ఉన్నా దాంట్లో మీరు కాసుల కోసం ఆశపడి జోక్యం చేసుకొని రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నం చెయ్యగా మరో వర్గ వ్యక్తి మీతో వాగ్వదానికి దిగి నిలువరించిన సంగతి కూడ ప్రజలు కథలు కథలుగా మాట్లాడుకుంటున్నారు అన్న సంగతి విధితమే.ఎన్టీఆర్ మరియు 1/70,1/59 యాక్ట్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగం ఐదో షెడ్యూల్లో






ప్రత్యేకమైన హక్కులు అవకాశాలు కల్పించడం జరిగింది. ఆ అవకాశాలను తుంగలో తొక్కి వాళ్ళ హక్కులని కాలరాస్తూ సింగరేణి తాసిల్దార్ కార్యాలయం అధికారులు వ్యవహరించడం వెనకాల మర్మం ఏంటి.గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను గిరిజన లబ్ధిదారులకు సక్రమమైన మార్గంలో చేర్చడం అధికారుల వృత్తి బాధ్యత అలాంటి అధికారులు తమ బాధ్యతను మరిచి బాధ్యతరహితంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమ సంపాదనకు పాల్పడుతు అమాయక గిరిజన ప్రజల దగ్గర వసూళ్లకు పాల్పడటం వెనకాల ఉన్నా రహస్యం ఏంటి.రాజ్యాంగ చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకొని అధికార దుర్వోనియోగాన్ని పాల్పడుతూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు చర్చనీయశంగా మారింది.జిల్లా కలెక్టర్ అయితే ఏంది మాపై అధికారులైతే ఏంది అని నిర్లక్ష్య ధోరణితో కోర్టు ఆర్డర్లను అధికారుల ఆదేశాలను కూడా లెక్కచేయకుండా డబ్బుంటే చాలు మాకు ఎవరికైనా డబ్బుతో దేనికైనా సమాధానం చెపుతామని శైలితో వ్యవహరిస్తున్న అధికారుల తీరు పై ప్రజలు మండి పడుతున్నారు. సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కడం లో సింగరేణి తాసిల్దార్ అధికారులకు ఆరితేరారు అన్న సంగతి చెప్పనక్కర్లేదు. గతంలో కూడా అనేక పత్రికల్లో అనేక కథనాలు వచ్చాయి కళ్యాణ లక్ష్మి పథకం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కళ్యాణ లక్ష్మి లో కూడా పరదర్శకంగా వ్యవహరించవలసిన అధికారులు కూడా అమాయకమైన ప్రజల దగ్గర అక్రమమైన మార్గంలో డబ్బు వసూలు చేసి అవినీతికి పాల్పడుతున్నారు అన్నా ముచ్చట్లు బయటకు వస్తున్నాయి.గిఫ్ట్ డిడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా రెవిన్యూ అధికారులకు పన్ను చెల్లించాల్సిందే అదే విధంగా పట్టా బుక్కుల్లో గాని టీం 33లో గాని ధరణిలో ఏవైనా చిన్న చిన్న తప్పులు దొరిలిన వాటిని సరిదిద్దుకోవాలన్న తమ దళారులకు పన్ను చెల్లించిన తర్వాత కట్టం కప్పం కట్టిన తర్వాతనే పని ఒక అడుగు ముందుకు పోతుంది అంటే రైతు తన న్యాయమైన సమస్యను పరిష్కారం చేయాలన్న రెవెన్యూ అధికారులకు తమ కింద పనిచేస్తున్న దళారులకు కప్పం కట్టిన తర్వాతనే పని ముందుకు సాగుతుంది.మరొక విషయం ఏమిటంటే కోర్టులు ఆర్డర్లు ఇచ్చిన ఆదేశాలు ఇచ్చినా అధికారులు కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు రెవెన్యూ డివిజన్ అధికారులు ఆదేశాలను కూడా లెక్క పట్టనట్టు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారానికి నాలుగు రోజులు వీరి చేసే తప్పిదాల వల్ల లోకయుక్త కోర్టు మరి ఇతర కోర్టులకు కమిషన్లకు చుట్టు తిరుగుతూ కాలం గడుపుతూ అధికార దినాల్లో ఇలా తిరుగుతారు సెలవు దినాల్లో సైలెంట్ గా వచ్చి రాత్రి సమయంలో పనులు చేసుకుని చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని లోగడ మాట.

# జాగో బంజారా.... మారో నంగారా

**మార్ నంగరిమా మార్ సేవ బెయా మార్ తొలజా భవాని**

**కొత్తగూడెంలో జరగనున్న ఆల్ ఇండియా బంజారా సేవ సంగ్ సర్వ సభ్య సమావేశం**

**బంజారా జాతి మోలుకొల్పు సమావేశంబంజారా జాతికి ఈ ప్రభుత్వంలో కనీసం ఓ మంత్రి పదవి మరియు నామినేట్ పోస్టు ఇవ్వాలి**

**డాక్టర్ శంకర్ నాయక్ఎంబిబిఎస్,ఎంఎస్ అధ్యక్షతన జరగనున్న సమావేశం**

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

రోజు రోజుకి అప్డేట్ పేరుతో బంజారా సంస్కృతి, సంప్రదాయాలను, ఆచారాలను బంజారా ప్రజలు మర్చిపోతున్న తరుణంలో జాతిని జాగృతం చెయ్యాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ శంకర్ నాయక్ ఎంబిబిఎస్, ఎంఎస్ గారి నెత్రుత్వంలో ఆల్ ఇండియా బంజారా సేవ సంగ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో సర్వ సభ సమావేశం తేదీ 18డిసెంబర్24న జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎక్స్ ఎమ్మెల్సీ శ్రీ సభవత్ రాములు నాయక్ ఆల్ ఇండియా సేవ సంగ్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు హాజరు కానున్నారు. ఈ సర్వ సభ సమావేశానికి బంజారా జాతికి చెందిన నాయకులు,



జాతి మేలు కోరే బంజారా భాయ్ తాండేర్ నాయక్ లు,గోర్ దేవి దేవతలును కొలుస్తున్న జాతి పూజారులు, జాతి మేలును కోరే విఘ్నులు, జాతి జాగృతం, మేలును ఆశించే ప్రతి ఒక్కరు పాల్గొనాలని జాతి మేలు కోసం సంప్రదాయ ఆచారాలనీ కాపాడుకోవడానికి సలహాలు సూచనలు ఇవ్వాలని, రోజు రోజుకు వెనుకబడిపోతున్న మరియు అంతరించి పోతున్న మన సంప్రదాయ, ఆచారాలనీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా మన జాతి శ్రేయస్సు కోరే వారి పై ఉందని కాబట్టి ప్రతి బంజారా జాతి బిడ్డ ఈ సమావేశంలో పాల్గొని సలహాలు సూచనలు ఇవ్వాలని డాక్టర్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.అలాగే ఈ కార్యక్రమంలో మన దేవి దేవతలు తొలజా భవాని, మేరమా భవాని లాంటి జాతి దేవతల గుడి గోపురాలను ప్రతిష్టించే విషయాల పై చర్చ ఉంటుందని. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవ భయ సద్గుణాలు,




జాతిని జాగృతం చెయ్యడానికి, జాతి అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ప్రస్తుత తరాలకు తెలియజేయడానికి చేసిన కృషిని వివరించడానికి చెప్పయాల్సిన కార్య నిర్వహణ గురించి చర్చించే అవకాశం ఉందని తెలిపారు. కాగా డాక్టర్ నుణావత్ శంకర్ నాయక్ ఎంబిబిఎస్, ఎంఎస్ అలాగే వారి సతీమణి డాక్టర్ స్వప్న ఎంబిబిఎస్, డిజిఓ ఇరువురు సంకల్ప హాస్పిటల్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నారు. జాతి అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసే ఈ దంపతులు వెనుకబడిన గిరిజన వర్గాలకు వారి హాస్పిటల్ ద్వారా ఉచిత సేవలు కూడ అందిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోని తీసుకోని రావడం వెనక బంజారా జాతి పాత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి బంజారా జాతి ప్రజల కృషి వెలకట్టలేనిదాని అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వ కాబినెట్లో బంజారాలకు ప్రాతినిద్యం లేకపోవడం దురదృష్ట కరం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన బంజారా జాతికి కాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే వివిధ కార్పొరేట్ మరియు నామినేట్ పోస్టు బంజారా బిడ్డలకు ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోని రావాల్సిన అంశం పై చర్చ జరగాలని ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడిని మరియు బంజారా దేవి దేవతల గుడులు కట్టించాలని అలాగే బంజారా దేవి దేవతల పూజారులను గుర్తించి ఆ పూజారులకు గవ్రవా వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టే విధంగా అడుగు ముందుకు వెయ్యాలని ఈ అన్ని విషయాల పై బంజారా బిడ్డలు చర్చలు చేసి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలు తీసుకోని వెళ్ళ వలసిన అవశ్యకత ఉందని తెలిపారు. కాబట్టి బంజారా జాతిలో ఉన్నా బుద్ధిజీవులు,విఘ్నులు పాల్గొని బంజారా జాతి హితం కోసం వారి సలహాలు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని పిలిగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఎం.డి మోసిన్, ఉపాధ్యాయులు సుప్రియ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పంచలింగాల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవులు, నర్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ రహీమ, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రఫీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక పాత్రికేయుడు అరుణ్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. అంతేగాక ఈ మధ్యనే విడుదలైన జే.ఎల్ ఫలితాల్లో కేటగిరిలో 4 ర్యాంకు సాధించి జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన మోగులయ్య ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సన్మానించడం జరిగింది. విద్యార్థులు ఎంఈఓ గా ప్రవీణ్, హెడ్మాస్టర్ గా గౌతం దేవ,వైస్ ప్రిన్సిపాల్ గా తరుణ్,ప్రవళిక, శివాని, శృతి, నిఖిత, , పీఈటీగా మణిక్రాంత్ పాల్గొని వారి వారి పాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎండి. మోసిన్ మాట్లాడుతూ..దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు అన్నీ రంగాల్లో ముందుండటానికి ఉపయోగపడతాయని,ప్రతి రోజూ బ్లాక్ బోర్డు చాక్ పీస్ అని కాకుండా కొత్త విషయాలు నేర్చుకుంటారన్నారు.ఆహ్లాదకరమైన కార్యక్రమాల నిర్వహణ చేత విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తాయని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో ఉండి మంచిగా చదువుకోవాలని పాఠశాలకు రెగ్యులర్ గా రావాలని, మీయొక్క ప్రగతే ఉపాధ్యాయులకు అత్యధికంగా సంతోషం కలిగించే విషయమని ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్,తదితరులు పాల్గొన్నారు.





# క్రీడాకారులకు జెర్సీ డ్రెస్సులు అందజేత

## కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

సీఎం కప్ లో భాగంగా మండల స్థాయి ఖో-ఖో పోటీలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీకి వెళ్లిన శివంపేట మండల ఖో- ఖో జట్టుకి 15 మంది కి ఏకరూప దుస్తులు జెర్సీ డ్రెస్ లు అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ,రాష్ట్రం లో క్రీడలను , క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశం తో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడలకు తనవంతు బాధ్యతగా క్రీడాకారులకు ఏకరూప దుస్తులు అందించడం జరిగింది అని అన్నారు.



# జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త పెళ్లిరోజు సందర్భంగా బగులాముఖి శక్తిపీఠం అమ్మవారికి ప్రత్యేక పూజలు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

పి ఎం జి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ సంఘసేవకులు నిత్యం పార్టీలకు అతీతంగా ప్రజాజాసేవకే పరితపించే నాయకుడు తాజా మాజీ శివంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాఏస్వాతి గార్ల పెళ్లి రోజు సందర్బంగా ఈరోజు బగలముఖి శక్తి పీఠంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రమణ గౌడ్ మరియు తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పబ్బ మహేష్ గుప్తా గారు చిన్న వయస్సు నుండే పెద ప్రజల మధ్యలోనే ఉంటూ తన వ్యాపారంలో సంపాదించే ప్రతి పైసా కష్టాలో ఉన్న వారికీ ఆదుకోవడానికి పరితపించే నాయకుడు.ఇలాంటి నాయకుడికి భవిషత్తులో మనము అండగా ఉండాలని మాట్లాడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామా కమిటీ అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, మాజీ ఉప్ప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేష్,బసంపల్లి రామ గౌడ్ పాలకమండలి సభ్యులు వంజరి కొండల్ పోచ గౌడ్ దావయి అశోక్ కోవూరి వెంకటేష్, దేవన బోయిన వెంకటేష్,అశోక్,కల్లూరి వెంకటేష్,త్రినిష్ గౌడ్,ఖదీర్ బసంపల్లి సుదర్శన్ గౌడ్ భాస్కర్ సెట్, హరీష్ రేవంత్ సత్యం, రవి నాయక్, నవీన్ శ్రీనివాస్, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కేంద్రంలో న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ : 17**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం డిసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావుకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని న్యాయవాదులు కోరారు. న్యాయవాదులు మరియు గుమస్తాలు అద్దె ఇళ్లలో ఉంటున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో తమకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇట్టి వినతి పత్రానికి స్పందించిన డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి స్థలానికి కేటయించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మరియు న్యాయ గుమస్తాలు పాల్గొనడం జరిగింది.



# ప్రజలను మోసం చేస్తే పుట్టగతులుండవ్:

## కార్పొరేటర్ కొలుకుల జగన్..

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర ప్రజలను మోసం చేయడంతో పాటు అవినీతి,అరాచకాలు,అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు పుట్టగతులుండవని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు.బి.ఆర్.ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు లగచెర్ల రైతుల అరెస్ట్ లను నిరసిస్తూ మంగళవారం జగద్గిరిగుట్ట బస్టాప్ లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి బి.అర్. ఎస్. శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుచేయడం లో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు.అధికారమదంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.ఏడాది పాలనలో అభివృద్ధి కంటే అవినీతే రాజ్యమేలుతుందని విమర్శించారు.కాంగ్రెస్ పాలన పై ప్రజలు విసుగు చెందుతున్నారు.సిఎం రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచెర్ల రైతులను కాపాడలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,యూత్ నాయకులు కొలుకుల జైహింద్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..




# హెల్త్ అసిస్టెంట్ (యం ) ఉద్యోగాల నియామకాలపై అసెంబ్లీలో మాట్లాడాలని వినతి పత్రాన్ని సమర్పించారు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి : డిసెంబర్ : 17**

యంపిహెచ్ డబ్ల్యూ (పురుషుడు) యొక్క బాధ్యత ప్రధానంగా వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, అంటువ్యాధుల వ్యాప్తిని గుర్తించడం మరియు నియంత్రించడం, పర్యావరణ పరిశుభ్రత, సురక్షితమైన తాగునీరు, ప్రమాదాలు, గాయాలు, కాలిన గాయాలు మొదలైన అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స, సాధారణ చిన్న అనారోగ్యాల చికిత్సకు సంబంధించిన కార్యకలాపాలపై దృష్టి పెడుతు ప్రజల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ రికార్డుల రూపంలో ప్రైమరీ హెల్త్ సెంటర్కు అందించేవారు, అలాంటి ఎంపీహెచ్డబ్ల్యూ (యం ) ఉద్యోగాలను గత 22 సంవత్సరాలుగా భర్తీ చేయడం లేదు అని హెల్త్ అసిస్టెంట్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు వాపోతున్నారు. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పురుషుల ఉద్యోగాల నియామకాల గురించి అసెంబ్లీలో మాట్లాడాలని క్వాలిఫైడ్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రమేష్ కోరారు. మంగళవారం హైదరాబాదులోని అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కోర్సు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్న నియామకాలు చేపట్టడం లేదని తెలిపారు. ఈ విషయమై అసెంబ్లీలో మాట్లాడాలని హెల్త్ అసిస్టెంట్ అభ్యర్థులు కోరడం జరిగింది.



# బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు అవాస్తవం : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

బీఆర్ఎస్‌పై కావాలనే బురద జల్లుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పులు చేసి కమీషన్ల కోసం పంచుకుతిన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అసలు తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా భట్టి ఏదేదో మాట్లాడుతున్నారు. తమ హయాంలో వడ్లు కొన్నాం.. ఠంచన్‌గా పైసలు ఇచ్చాం. భట్టి విక్రమార్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



# నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన

**హైదరాబాద్,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.



# అనాథలకు అన్నదానం చేసిన హిమవంత్ గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు కీర్తిశేషులు బుడ్డ గౌరీ శంకర్ గౌడ్ స్వర్గీయులై నెల రోజులు పూర్తిఅయ్యినందున ఆయన కుమారుడు బుడ్డ హిమవంత్ గౌడ్ హెచ్.ఎం.టి.కాలనీ లోని నిర్మాణ్ అనాద శరణాలయంలో అన్నదానం చేశారు.ఆయన తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిలారపు జగదీశ్వర్,అభిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ భాగ్ అమీర్ లో లో నివాసం ఉంటున్న మధు గౌడ్ కు ఆక్సిడెంట్ వలన కాలు ఫ్రాక్చర్ కావడం తో ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని శ్రీకర్ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది. వారు కోలుకున్న తరువాత కూకట్పల్లి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా వారికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 52,500 రూపాయలు మంజూరు అయినవి.ఆ చెక్కును మంగళవారం వెంకటేశ్వరరావు కార్యాలయంలో మధు గౌడ్ భార్య సంగీత కి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సంగీత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి,జగదీశ్వర్ గౌడ్ కి, గుత్తి మొక్కల వెంకటేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన నాయకులు మర్యాదపూర్వకంగా బండి రమేష్ ను కలిసిన నాయకులు...

## నాయకులకు సన్మానం చేసిన కాంగ్రెస్ నేత బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన పలువురుని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సన్మానించారు.అధ్యక్షుడిగా గెలిచిన బొమ్మక అజయ్, ఎండి సలీం కుకట్పల్లి నియో జకవర్గ ప్రెసిడెంట్, ఎండి ఆరిఫ్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ ,ఎండి సుల్తాన్ కుకట్పల్లి బాలాజీ నగర్ యూత్ ప్రెసిడెంట్, జోగారావు కూకట్పల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్, డి ప్రణీత కూకట్పల్లి నియోజకవర్గ జనరల్ సెక్రటరీ, రంగస్వామి కూకట్పల్లి కేపీహెచ్బీ యూత్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారిని బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో రమేష్ ని సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. అజయ్ ను అతని మిత్ర బృందాన్ని రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, బాకీ, యూసఫ్ ,అస్లాం, ఆయాజ్, ప్రవీణ్, నర్సింగ్ రావు , టోచర్, పర్వేజ్ , థామస్ తదితరులు పాల్గొన్నారు.




# సమాజ శ్రేయస్సు కోసం పోరాడేది సిపిఐ పార్టీ :

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వ్యక్తి కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పోరాడేది సీపీఐ పార్టీయేనని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు.కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట శాఖ పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సందర్భంగా మంగళవారం శాఖ సభ్యులకు,పార్టీ సభ్యత్వ కార్డులను ఆయన అందజేశారు.గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై సభ్యత్వాలు అందచేసి మాట్లాడారు.దేశ స్వాతంత్రం కొరకు ప్రాణ త్యాగాలకైనా సిద్దమని చెప్పి తెల్లదొరలు పోయి నల్ల దొరలు కాదు సంపూర్ణ స్వాతంత్రం నినాదాన్ని ఇచ్చి అందరికి సమానమైన ఫలాలు అందించాలంటే సోషలిస్టు వ్యవస్థతోనే అది సాధ్యమని తెలిపారు.నాటి నుండి నేటి వరకు అనేక త్యాగాలను చేసిన చరిత్ర సిపిఐ కే ఉందన్నారు.ఈ రోజు కేంద్రంలో,రాష్టంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేద ప్రజలకు కనీస అవసరాలైనా భూమి,విద్య,వైద్యం ను ప్రజలకు ఉచితంగా అందించకుండా మరిన్ని పన్నులు మోపి వాటికి దూరం అయ్యే విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. పేద మధ్యతరగతి ప్రజలపైన పన్ను భారం వేసి పారిశ్రామికావేత్తలకు పన్ను రేట్లు తగ్గించి,రుణాలు ఇచ్చి వ్యాపారం చెయ్యడానికి ఉపయోగపడుతున్నాయయే తప్ప పేద ప్రజలకు మాత్రం సంపన్నులకు ఇచ్చిన రాయితీలను కూడా ఇవ్వట్లేదని ఆక్షేపించారు.అన్ని బూర్జువా పార్టీలు వారి నాయకత్వం లేక పెట్టుబడిదారుల కోసం పని చేస్తాయని కానీ కమ్యూనిస్టులు మాత్రం పేద,మధ్యతరగతి ప్రజల కోసం అనుక్షణం పోరాటం చేస్తారని అన్నారు.సిపిఐ సభ్యత్వం అందరికి ఇవ్వరని దాని సిద్ధాంతం కోసం ఎర్రజండా పట్టేవారికి మాత్రమే ఇస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జానకిరామ్,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,సభ్యులు నగేష్ చారి,సోమయ్య,సామెల్,రవి,నర్సింహరెడ్డి,భాస్కర్ లు పాల్గొన్నారు..



# రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ది ప్రసాదించాలని అంబేద్కర్ కి వినతిపత్రం అందించిన...సురేష్ రెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజి మంత్రివర్యులు కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ కి వినతిపత్రం అందించిన సురేష్ రెడ్డి.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.అనంతరం సుభాష్ నగర్ డివిజన్,సూరారం కాలనీ ఆర్.జి.కే ఆటో స్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లోపార్టీ డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శివాజీ,మహిళా అధ్యక్షురాలు మంగ,ఆర్.జి.కే అధ్యక్షులు శివ గౌడ్,తార సింగ్,రాజు గౌడ్,విజయ్,వరలక్ష్మి,సంధ్య, రత్న,సంగీత,కిషన్ చారి,బైరేష్,నరేందర్ రెడ్డి,నారాయణ,కృష్ణ, వెంకట్ రెడ్డి,మైత్రి నగర్,తెలుగు తల్లి నగర్ నాయకులు కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం:

## తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క..

## అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉంది- దరువు అంజన్న..

తెలుగు వెలుగు ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు.ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని,అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని,మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు.బతుకమ్మ అంటే కేవలం ఒక పండుగనే కాదని అది ఒక ఉద్యమమని అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు.మనలో మనకు తేడాలు వస్తే సర్దుకోవాలి.ఆ గండు చీమలు చూసి మనం నేర్చుకోవాలి.ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా,మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవదురా,అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య





**నూతన కార్యవర్గం ఎన్నిక..**

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గౌరవ అధ్యక్షురాలుగా : విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా :ఏపూరి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా : రమేష్ పోతుల,ఉపాధ్యక్షులుగా : అనిత కుమారి ప్రభాకర్,సురేష్, సహాయ కార్యదర్శులుగా: రాకేష్, నూతన్ కోశాధికారిగా : భాస్కర్ నాయక్,కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి,కుర్తి లింగన్న, గంగారత్నం,మహమ్మద్ ఆఫీజ్ లను ఎన్నుకొన్నారు..

# ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కూన శ్రీశైలం గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శివంపేట్ మండల్ నవాబ్పేట్ విలేజ్ లోని ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని యూనియన్ ఉద్యోగులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం,ఎంప్లాయిస్ తో కలిసి సమావేశం అయ్యారు.యూనియన్ సభ్యులను కూన శ్రీశైలం గౌడ్ కంపెనీలో పనిచేసే ఎంప్లాయిస్ యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎంప్లాయిస్ సమస్యలు ఏవైనా తాను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి.వెంకటేశ్వర్రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మైసయ్య,దయాకర్, ఎస్.వి.సుబ్బారావు,బి.లక్ష్మణరావు,వెంకన్న,నర్సయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకి ఘన స్వాగతం పలికిన స్థానిక తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

తెలుగు వెలుగు ప్రతినిధి

గుడివాడ నియోజకవర్గ ఎం ఎల్ ఏ గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన తరువాత మొదటిసారిగా కె పి హెచ్ బి కాలనీకి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకి స్థానిక తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె ఎన్ టి యు ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అట్లూరి దీపక్, చెరుకూరి రవి, కంకనంపాటి కృష్ణకిషోర్, ప్రసాద్, కొల్లూరి శ్రీను, మదన్ మోహన్, ఆర్ కె చౌదరి, పవన్ మార్ని, గొంది హేమాద్రి నాయుడు, శివ , అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



# నాలలో పడి మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయండి..

## . జోనల్ కమిషనర్ను కలిసి విన్నవించిన బండి రమేష్

తెలుగు వెలుగు ప్రతినిధి

మూడు రోజుల క్రితం నాలాలో పడి మరణించిన ఫతేనగర్ డివిజన్ కి చెందిన ముజ్మిల్ కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ మంగళవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. ఐదు లక్షల నష్ట పరిహారం ఇవ్వడంతోపాటు ముజ్మిల్ తండ్రికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈమేరకు ఆయన చౌహాన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య ,యూసఫ్, ఆయాజ్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం తమ వివరాలను నమోదు చేసుకోండి...

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

తెలుగు వెలుగు ప్రతినిధి



ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు.ఇండ్లు లేని ప్రతి పేదవారి కోసం ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, నెలాఖరులోగా (31 తేదీ ) ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని, 500 మందికి ఒక సర్వేయర్ ఉంటారని ప్రతి ఒక్కరు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుందని పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారని,ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారని , ఈ చక్కటి అవకాశంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేయూకోవలని అన్నారు. ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారని,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారని తెలియచేసారు.ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చనీ పరికపూడి గాంధీ తెలియచేసారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలియచేసారు.

# లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చేల్లో నిర్బంధించడం అవమానస్యమైన చర్య...

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు లగచర్ల రైతులపై జరిగిన దాడికి అరెస్టుకు నిరసనగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని రిక్షా పుల్లర్స్ కాలనీ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లగచర్ల రైతులు తమ భూమి అని అన్నందుకు అరెస్టు చేసి గత 40 రోజుల నుండి రైతులను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ పెట్టి హింసించి గుండె నొప్పికి గురైతే వారి చేతికి సంకెళ్లు వేసి దేశద్రోహుల లాగా చూస్తున్నారని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతును రాజులు చేస్తామని చెప్పి రైతుబంధు రైతు బీమా ఇలాంటి పథకాలు అన్ని తీసేసి రైతులను జైలు పాల్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గురించి రైతుబంధు పథకం రైతు భరోసా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి రైతులు ఆత్మగౌరంగ తల ఎత్తుకొని బతికేతట్టు చేసినారని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఉద్యమం చేపట్టి రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానాయకులు మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, ప్రవీణ్, పర్వతాల సతీష్ కుమార్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# లగచర్ల ఘటనకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన

## బి.ఆర్.ఎస్ నేతలు..

తెలుగు వెలుగు ప్రతినిధి

బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక నాయకులతో కలిసి హైదర్ నగర్ మెయిన్ రోడ్ లో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన అల్లుడి గురించి భూములు సేకరించాలని అనుకుంటే లగచర్ల రైతులు తమ భూమి ఇవ్వను అన్నందుకు అరెస్టు చేసి గత 40 రోజుల నుండి రైతులను జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ పెట్టి హింసించి, గుండె నొప్పికి గురైతే వారి చేతికి సంకెళ్లు వేసి హాస్పిటల్ కి తీసుకొచ్చారని వారిని దేశద్రోహుల లాగా చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కదా అని అధికారం ఉందని పదవులకురాజీనామా చేసి ప్రాణాలకు తెగించి ఉద్యమం చేసి తెలంగాణ తెచ్చి తొలి ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ ని అలాగే కేటీఆర్, హరీష్ రావు లను బిఆర్ఎస్ నాయకుల పైన కేసులు పెట్టి అరెస్టు చేయించాలని చూడడం మీ అవివేకానికి కి నిదర్శనమని అన్నారు. ఇవన్నీ ప్రజలుగమనిస్తున్నారని సంవత్సరం నుంచి అభివృద్ధి ఏమి చేయకపోగా విజయోత్సవ జరుపుకుంటున్నారని దానికి మీరు కట్టుబడి ఉంటే ఇప్పటికైనా ఏదైనా ఒక నియోజకవర్గంలో మీ శాసనసభ్యునీ రాజీనామా చేసి గెలిపించినట్లయితే ప్రజల ఆమోదం ఉందని గుర్తిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, నక్క శ్రీనివాస్, కలీం బాయ్, ఎర్రబెల్లి సతీష్ రావు, వెంకట్రావు, అభిబి బాయ్, షరీఫ్ బాయ్, అమిత్ బాయ్, సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రఘు, కిషన్ రావు, లతీఫ్, ఆశు, సత్తార్, రామచందర్, శ్రీనివాస్, సదాశివరావు, రాంబాబు, ముక్తాయర్, బాబు, జకీర్, రవీందర్, నరసింహారెడ్డి, మోహన్ రావు, వాసు, రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతి పత్రం సమర్పించిన

## విద్యార్థి నాయకుడు వి. యశ్వంత్ కుమార్..

తెలుగు వెలుగు ప్రతినిధి

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ%శీ% కు బి.ఆర్.ఎస్ విద్యార్థి నాయకుడు వి యశ్వంత్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పర్వతాల సతీష్ కుమార్, శీను, వినోద్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# మందేసీ... చిందేసిన ఎమ్మెల్యే

## వారం తరువాత వీడియోలు వైరల్

**బాపట్ల, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**



ఓ నేత పుట్టిన రోజు వేడుకల్లో షాంపైన్ పొంగించడానికి ఎమ్మెల్యేకు ప్రొటోకాల్ గుర్తుచేసి దానిని ఓపెన్ చేసే మహద్భాగ్యం సదరు నేతకు కల్పించడం, మందేసి చిందేయడం వీటన్నింటికీ బాపట్లలోని పాండురంగాపురం బీచ్ వేదికగా నిలిచింది. ఈ నెల 11న బాపట్లకు చెందిన బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పుట్టిన రోజు కావడంతో, పదో తేదీ అర్ధరాత్రి నుంచే పాండురంగాపురం బీచ్ వేదికగా వేడుకలకు తెర తీశారు. బాపపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత అనంత వర్మతో పాటు పలువురు నేతలు, అనుచరులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. వేడుకల్లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మందు గ్లాసు చేతిలో పట్టుకుని చిందేసిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో పాటు వారి మధ్య జరిగిన సంభాషణలు కూడా ప్రజల్లో చర్చకు దారి తీశాయి. వేడుకల్లో భాగంగా షాంపైన్ బాటిల్ ఓపెన్ చేసే క్రమంలో అన్నీ ఆయనే ఓపెన్ చేయాలా అని ఒకరంటే.. ప్రొటోకాల్ అని వైసీపీ నేత అనంతవర్మ అనడం, సదరు బాటిల్‌ను ఎమ్మెల్యే నరేంద్రవర్మే ఓపెన్ చేయడం ఇవన్నీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పుట్టిన రోజు వేడుకలు జరిగి వారం గడిచాక అక్కడ అంతర్గతంగా జరిగిన వీడియోలు బయటకు రావడం వెనక అక్కడ వేడుకల్లో పాల్గొన్న వారే కావాలనే వీటిని బయటకు విడుదల చేశారనే అనుమానాన్ని నేతలు వ్యక్తం చేస్తున్నారు.సాధారణమే కానీ.. ప్రైవేటు కార్యక్రమంగా జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో మందేయడం, చిందేయడం, మ్యూజికల్ నైట్ ఇవన్నీ కూడా సర్వ సాధారణమే. కానీ ఆ వేడుకల్లో పాల్గొన్నది ప్రస్తుతం టీడీపీ తరపున బాపట్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కావడంతో ఆ మందు, విందులపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

# జనసేనలోకి మంచు మనోజ్, మౌనిక?

**తెలుగు వెలుగు ప్రతినిధి**



మంచు కుటుంబ తగాదాలో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. మోహన్ బాబు చిన్న కొడుకు మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక రాజకీయ రంగ ప్రవేశానికి సర్వం సిద్ధమైనట్టు ప్రచారం చక్కర్లు

కొడుతోంది. ఈ పొలిటికల్ అరంగేట్రానికి ఆళ్లగడ్డ వేదిక కానున్నట్టు సమాచారం. సోమవారం, మాజీ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి జయంతి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలో వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మనోజ్, మౌనిక దంపతులకు ఆహ్వానం వెళ్లింది. అయితే వీరిద్దరూ ఏకంగా వెయ్యి కార్లతో భారీ ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అనంతరం, భూమా ఘాట్ నుంచి రాజకీయ ఆరంగేట్రంపై ప్రకటన చేస్తారని చర్చ నడుస్తోంది. అందులో భాగంగా తమ బలం నిరూపించుకునేందుకు ఇలా ర్యాలీగా వస్తున్నారనే సమాచారం. భూమా కుటుంబంలో ప్రస్తుతం టీడీపీ నుంచి నాగిరెడ్డి పెద్ద కూతురు అఖియప్రియ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అయితే, అఖిలప్రియతో ఉన్న కొన్ని ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మౌనిక.. జనసేన వైపు చూస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఈ కారణంగానే జనసేనలో చేరుతున్నట్టు వార్తలు వినిపిస్తుయి. జనసేనలో ఉంటే టికెట్ కూడా దక్కే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.ఇక, మౌనిక పొలిటికల్ ఎంట్రీపై మనోజ్ గతంలోనే కీలక కామెంట్స్ చేశారు. అంతకుముందు తిరుమల దర్శనానికి వెళ్లిన సమయంలో మనోజ్ మాట్లాడుతూ.. మౌనిక రాజకీయాల్లోకి వెళ్లితే కచ్చితంగా తన మద్దతు ఉంటుందన్నారు. ఇదే సమయంలో తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదన్నారు. రాజకీయాల్లోకి రాకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే కోరిక మాత్రం తనకు ఉందన్నారు. నిజానికి, భూమా కుటుంబం రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉంది. భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిలు కర్నూలు జిల్లా రాజకీయాల్లో కీలక నేతలు.. వారి మరణం తర్వాత భూమా నాగిరెడ్డి పెద్ద కుమార్తె అఖిలప్రియ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆమె 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఆళ్లగడ్డ నుంచి పోటీచేసి విజయం సాధించారు. తండ్రి నాగిరెడ్డి నంద్యాల నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఇద్దరు టీడీపీలో చేరగా.. కొంతకాలానికి నాగిరెడ్డి మృతి చెందారు. ఇక, భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి కూడా రాజకీయాల్లో ఉన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల బాధ్యతల్ని భూమా కుటుంబమే చూసుకుంటోంది. ఇప్పుడు భూమా మౌనిక పొలిటికల్ ఎంట్రీపై చర్చ జరుగుతోంది.ఇదిలావుండగా, తన పొలిటికల్ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారంపై మనోజ్ స్పందించారు. ప్రస్తుతానికి ఏమీ మాట్లాడలేనని అన్నారు. అత్త గారి జయంతి నాడు మొదటిసారి తమ కూతురు దేవసేన శోభను ఆళ్లగడ్డ తీసుకొచ్చామని, జయంతి రోజు తీసుకొద్దామనే ఇన్నాళ్లు ఇక్కడకు తీసుకురాలేదు. తమ కుటుంబం, సోదరులు, స్నేహితులతో కలిసి ఇక్కడకు వచ్చానన్నారు. కానీ రాజకీయాల్లోకి రావటాన్ని మాత్రం కొట్టిపారేయలేదు. కాబట్టి, మనోజ్ మౌనిక పొలిటికల్ ఎంట్రీ ఖాయమనే అనుకోవచ్చు.

# జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు

**ఢిల్లీ,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

జమిలి బిల్లుకు మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. జమిలీ బిల్లుకు మద్దుతు ఇస్తున్నట్లు లోక్‌సభలో తెలిపారు. జమిలి బిల్లును తదుపరి చర్చకు తీసుకోవడంపై ఇవాళ లోక్‌సభలో ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. కొత్త పార్లమెంట్ భవనంలో తొలిసారి ఓటింగ్ జరుగుతుంది. లోక్‌సభలో పూర్తి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఓటింగ్ విధానాన్ని సభ్యులకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ వివరించారు. టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్పునకు సీఎం చంద్రబాబు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. జమిలీ ఎన్నికల వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. మీడియా రిపోర్టులు ఆధారంగా జనరల్ ఎన్నికలకు రూ. 6 వేల కోట్లు ఖర్చు అయ్యిందని వివరించారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఓటింగ్ శాతం ( 7శాతం) పెరుగుతుందని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఎన్నికల కమిషన్ ఖర్చు, రాజకీయ పార్టీల ఖర్చు తగ్గుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు పెట్టడం మంచిదేనని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అయితే జమిలి ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా చెబితే ఆ విధంగా నడుచుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం పార్లమెంట్లో చట్టం చేయబోతోందని, దానిని అందరూ ఆమోదించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లుకు టీడీపీ పార్టీ మద్దతిస్తుందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభివృద్ధికి అనుకూల బిల్లు కాబట్టి మద్దతిస్తున్నామన్నారు. దేశంలో సుపరిపాలనకు ఈ బిల్లు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అభివృద్ధి, సుపరిపాలనపై చర్చ జరిగినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.




# ప్రతి రోగికి సేవ చేయడమే లక్ష్యం కావాలి

### ఆరోగ్య భారత్ నిర్మాణంలో వైద్యులు భాగస్వామ్యం అవ్వాలి

### ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము పిలుపు

**మంగళగిరి,డిసెంబర్17తెలుగు వెలుగు :**

ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ 'యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు.. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని అన్నారు. 'మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యలు అందించాలి. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలన్నారు. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాల భూమి ఇస్తాము. దేశంలో ఏ ఎయిమ్స్



కు కూడా ఇలాంటి భూమి లేదు. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ. మంగళగిరి ఎయిమ్స భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని నా నమ్మకం. 960 బెడ్లతో, రూ.1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స సొంతం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ద్రౌపది ముర్మను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చి రాష్ట్రపతి కావడం ఆవిడ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీలేదు అనడానికి ఆమె జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రకమంలో పాల్గొన్న విద్యార్థులను చూసి.. 'అవకాశం ఉంటే నాకు ఇక్కడ చదువుకోవాలని ఉంది' అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఎయిమ్స మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వం. కొలనుకొండ లో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్ గా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. అంతకుముందు మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన రాష్ట్రపతికి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# విద్యార్థులు రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి

### కష్టపడితే ఏదైనా సాధించొచ్చు : సీఎం నారా చంద్రబాబునాయుడు

### ఎయిల్స్‌లో స్నాతకోత్సవానికి హాజరైన రాష్టపతి ద్రౌపతి ముర్ము

**గుంటూరు జిల్లా,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మును ఒక ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఒక ఆదివాసి కుటుంబం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అవడం ఆవిడ సాధించిన విజయమని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రపతికి శాలువ కప్పి సన్మానించారు. అలాగే తిరుమల శ్రీవారి మెమొంటోను బహుకరించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు. మెరిట్ సాధించిన నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది లేదనడానికి ద్రౌపది ముర్ము జీవితం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. దేశంలో ఏకు కూడా ఇలాంటి భూమి లేదని.. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ అని.. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 960 బెడ్లు ఉన్న ఆసుపత్రి... రూ. 1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్లుగా ఎదగడానికి టెక్నికల్ నాలెడ్జ్ కూడా ఉండాలని డైరెక్టర్ మధవానంద కర్ అంటున్నారని, ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశం ఉంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందన్నారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వమని సీఎం స్పష్టం చేశారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్‌గా మారిపోయిందని, డీప్ టెక్‌ను మెడికల్‌లో కూడా అమలు చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



# గ్రూప్ 2 పరీక్షలకు 45.57 శాతమే హాజరు

**హైదరాబాద్,డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

తెలంగాణ రాష్ట్రంలో సోమవారంతో గ్రూప్ 2 పరీక్షలు ముగిశాయి. మొత్తం 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి రెండు రోజుల పాటు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. డిసెంబరు 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1368 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అయితే సాధారణంగా గ్రూప్ 2 పరీక్షకు గణనీయమైన పోటీ ఉంటుంది. దరఖాస్తు సమయంలో కూడా దాదాపు ఐదున్న లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఏం జరిగిందో తెలియదుగానీ పరీక్షకు మాత్రం కనీసం సగం మంది కూడా హాజరుకాలేదు. డిసెంబర్ 15 (ఆదివారం) జరిగిన పేపర్ 1 పరీక్షకు 2,57,981 మంది అంటే 46.75 శాతం మంది, పేపర్ 2 పరీక్షకు 2,55,490 మంది అంటే 46.30 మంది పరీక్ష రాశారు. ఇక డిసెంబరు 16న ఉదయం జరిగిన పేపర్ 3 పరీక్షకు 2,51,738 (45.62 శాతం) మంది, మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 పరీక్షకు 2,51,486 (45.57 శాతం) మంది హాజరయ్యారు. పేపర్ 3 (ఎకానమీ) కఠినంగా ఉన్నట్లు అభ్యర్థులు తెలిపారు. ఈ పేపర్‌లో కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లు, సర్వేలు, పంటలు, జనాభా లెక్కలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మహాలక్ష్మి పథకం, రెవెన్యూ లోటు, జిల్లాల ర్యాంకులు తదితర అంశాలపై ప్రశ్నలు వచ్చాయని అభ్యర్థులు తెలిపారు. ఇక సోమవారం మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 (తెలంగాణ ఉద్యమం, చరిత్ర) పరీక్షలో తెలంగాణ తల్లి విగ్రహంపై సహా తెలంగాణ ఉద్యమం, కమిటీలు, ఉద్యమకారులు, సంస్థలు, పార్టీలు, ఉద్యమ గేయాలు, రైతు ఉద్యమాలు, నిజాం పాలన, విప్లవ సంస్థలు, ఎన్టీఆర్, చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఉద్యమంలో కేసీఆర్, సోనియాగాంధీ, చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ పాత్రలపై కూడా ప్రశ్నలు వచ్చాయి. అన్నింటికన్నా పేపర్ 4 పరీక్ష సులభంగా ఉన్నట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఫలితాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.



# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**



కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు? మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# మన ఊరు..మన బడిపై శాసన మండలిలో ప్రస్తావన

## మొదలు పెట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని

## గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని, ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని, స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చిందని, ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.



# మెడికల్ పీజీ అభ్యర్థులకు ఊరట

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ చదివినా, తెలంగాణ స్థానికత లేకుండా ఇక్కడ ఎంబీబీఎస్, బీడీఎస్ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 140ని సవరణ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. జీవో 140 ప్రకారం 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవడంతో పాటు ఎంబీబీఎస్ కూడా ఇక్కడే పూర్తి చేసిన వారికి తెలంగాణ స్థానికత కల్పిస్తారు. ఈ జీవో అమలను ప్రస్తుతం హైకోర్టు నిలిపివేసింది.




# వేములవాడలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి శాంతిహోమం

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో మంగళవారం వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు. రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు. అలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ. కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగిందని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు.



# బడిలో ఉండాల్సిన పిల్లలు ఆస్పత్రి పడకలపై ఉన్నారు..?

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# గుజరాత్‌లో రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

**గాంధీనగర్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు.మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



# లగచర్ల ఘటనలపై బీఆర్ఎస్ శ్రేణుల ర్యాష్ట్రవ్యాప్త ఆందోళన

## అన్ని నియోజకవర్గాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వినతులు

**హైదరాబాద్,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను సీఎం రేవంత్ రెడ్డి కాలరాశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలన్నారు. లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి విలాసవంతమైన టూర్లలో పాల్గొంటున్నారని విమర్శించారు. గిరిజన రైతులకు బెయిల్ రాకుండా కోర్టులో అడ్డుకుంటున్నారని, ఛాతీనొప్పి వచ్చినా చేతులకు బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసేవరకు బీఆర్ఎస్ నాయకులు వెంటపడి నిలదీస్తామన్నారు.





# మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

**హైదరాబాద్,డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మూడో రోజుకు చేరాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాలు కొనసాగనుంది. ఆ తర్వాత మూడు కీలక బిల్లులు ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. వాటిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. అదేవిధంగా టూరిజం పాలసీపై లఘు చర్చ జరగనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. లగచర్లలో పోలీసుల దౌర్జన్యకాండ, గిరిజన రైతులపై థర్డ్ డిగ్రీ, రైతుకు బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ సభ్యులు చేసిన ఆందోళనలతో ఉభయసభలు దద్దరిల్లాయి. బాధిత రైతులకు న్యా యం జరిగేదాకా కాంగ్రెస్ సర్కార్‌ను వదిలేది లేదని గులాబీ పార్టీ హెచ్చరించింది. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభ సమావేశం కాగానే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక బిల్లుపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు ముందుగా లగచర్ల గిరిజన రైతులపై పోలీసులు సాగించిన దమనకాండపై చర్చించేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ లగచర్ల రైతులపై పోలీసు దౌర్జన్యకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఆమోదించి చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్లలో ఫార్మా పేరిట ప్రభుత్వ నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక గిరిజన రైతులపై సర్కార్ నిర్బంధకాండ, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం, నెల రోజులుగా వారిని జైళ్లలో బంధించిన అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఇదేమి రా జ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' 'నహీచలేగా నహీచలేగా.. తానాషాహీ నహీచలేగా' 'నహీచలేగా నహీచలేగా.. లాఠీ లూటీ నహీచలేగా' అంటూ పెద్దపెట్టున నినదించారు. శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ, విపక్ష సభ్యులు సభాసంప్రదాయాలు పాటించాలని కోరారు. ఆందోళన విరమించాలని, మాట్లాడే అవకాశం కల్పిస్తామని సభాపతి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూల్ బుక్‌లోని అంశాలను చదివి వినిపించారు. సభలో నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో నిరసన మధ్యనే మంత్రి జూపల్లి ప్రసంగం కొనసాగించాలని స్పీకర్ సూచించారు. విపక్ష సభ్యుల వద్ద ఉన్న ప్లకార్డులను తీసుకోవాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. మార్షల్స్ దగ్గరకు రావడంతో బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంవైపు దూసుకెళ్లారు. బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు, ప్లకార్డులు తీసుకునేందుకు మార్షల్స్ ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయి దావేశారు.




# వనౌటు దేశంలో భారీ భూకంపం

## 7.3 తీవ్రతతో సంభవించిన భూకంపం

## భూకంపం ధాటికి ఊగిపోయిన ఎత్తైన భవనాలు

## భారీగా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం

**పోర్ట్ విల,డిసెంబర్ 17తెలుగు వెలుగు :**

పసిఫిక్ ద్వీప దేశం వనౌటు ను భారీ భూకంపం కుదిపేసింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనౌటు తీరంలో మంగళవారం ఉదయం అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలోనే అతిపెద్ద నగరమైన రాజధాని పోర్ట్ విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించారు. 7.3 తీవ్రత తర్వాత ఇదే ప్రాంతంలో పలు మార్లు 5.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం ధాటికి ఎత్తైన భవనాలు ఊగిపోయాయి. అనేక భవనాలు, కార్లు దెబ్బతిన్నాయి. పోర్ట్ విలాలోని యూఎస్, యూకే, ఫ్రాన్స్ సహా పలు దేశాల రాయబార కార్యాలయాలు ఉన్న భవనం ధ్వంసమైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ భూకంపం ఘటనలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# ప్లకార్డులతో నిరసనలు తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## సభను వాయిదా వేసిన గుత్తా సుఖేందర్

**హైదరాబాద్, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. సభ్యుల ఆందోళనల మధ్య రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇక కౌన్సిల్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. మండలి ఆవరణలో తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# తుఫాన్ బీభత్సానికి మాయట్ అతలాకుతలం

## ఆదుకునేందుకు సిద్ధమని ప్రధాని మోడీ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్17తెలుగు వెలుగు :**



తుపాను ధాటికి ఫ్రాన్స్‌కు చెందిన ఓవర్సీస్ ప్రాంతమైన మాయోట్ దీవులు అతలాకుతలమయ్యాయి. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విపత్కర సమయంలో ఫ్రాన్స్‌కు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైన మేర సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన ఆలోచనలన్నీ బాధిత కుటుంబాలపైనే ఉన్నాయని అన్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సారథ్యంలో ఈ విషాదాన్ని ఫ్రాన్స్ అధిగమిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆఫ్రికాఖండంలోని మొజాంబిక్ ఛానల్‌లో ఈ దీవులుంటాయి. హిందూ మహాసముద్రంలోని మయోట్ దీవుల్లో చిడో తుపాను సోమవారం బీభత్సం సృష్టించింది. తుపాను దాటికి దీవి మొత్తం చిగురుటాకులా వణికిపోయింది. గడిచిన వందేళ్లలో ఈ స్థాయిలో తుపాను రావడం ఇదే తొలిసారి. తుపాను తీవ్రత తెలుసుకున్న ఫ్రాన్స్ ఆగమేఘాల మీద సహాయక చర్యలు ముమ్మరం చేసింది. అక్కడున్న వారిని రక్షించేందుకు నౌకలను, మిలటరీ హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మీడియా నివేదికల ప్రకారం మరణాలు వేల సంఖ్యలోనే ఉండొచ్చని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# మరోసారి స్కూళ్లకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం నిత్యకృత్యంగా మారింది. గత వారం రోజుల్లో ఏకంగా మూడుసార్లు ఢిల్లీ పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి బెదిరింపులు వచ్చాయి. మంగళవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిల్లీలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని సరస్వతి విహార్‌లో గల ఓ పాఠశాలకు బెదిరింపులు వచ్చినట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఆయా పాఠశాలల వద్దకు చేరుకొని విద్యార్థులను, సిబ్బందిని ఖాళీ చేయించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



# థియేటర్ తొక్కిసలాట ఘటన

## బాలుడు శ్రీతేజ్ పరిస్థితి విషమం

## ఆస్పత్రిలో పరామర్శించిన సిపి సివి ఆనంద్

## సంధ్య థియేటర్ లైసెన్స్ రద్దు దిశగా చర్యలు

**హైదరాబాద్,డిసెంబర్17తెలుగు వెలుగు :**

ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి వచ్చిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినాతో కలిసి బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. '13 రోజులుగా బాలుడికి చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారు. డిసెంబరు 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నారు. పూర్తిగా కోలుకునేందుకు సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు బులిటెన్ విడుదల చేస్తారని సీపీ తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. థియేటర్‌కు ఇరువైపులా రెస్టారంట్‌లు ఉన్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రిచేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.



# ప్రపంచం మీద డాలర్ పెత్తనం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చని కొంత మంది ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్యవ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి అండగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసు అమెరికన్ డాలర్. ఐతే, అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. ఉదాహరణకు, 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అను కోండి. దాన్ని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండుదేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీల్లేదు. ఆ రెండు దేశాల వద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెండు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చు కోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. విధంగా డాలర్ మీద ఆధారపడటం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచమంతా డాలర్‌ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాలనుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటుగనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. అలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది.

ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయంలేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది.ప్రస్తుతం దాదాపు మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి శిక్షలను ఎదుర్కొం టున్నాయి. అయితే ఆ విధంగా శిక్షించడానికి ఐరాస నుండి అమెరికాకు ఎటువంటి అనుమతీ లేదు. దక్షిణాఫ్రికా దేశం జాతి వివక్షతను పాటించిన కాలంలో అంతర్జాతీయ సమాజం ఆదేశాన్ని శిక్షించడానికి ఆమోదం ఇచ్చింది. అటువంటి సందర్భాలేవీ లేకపోయినా అమెరికా తన పెత్తనాన్ని చెలాయిస్తూ తనకు లొంగని దేశాల ఖాతాలను స్తంభింపజేస్తూ వాటిని ఇబ్బందులపాలు చేస్తోంది. వాటిలో మూడవ ప్రపంచ దేశాలు ఎక్కువగా ఉన్నాయి. అమెరికా కన్నెర్రకు గురైన దేశాలు ఇప్పుడు డాలర్ ప్రమేయం లేని అంతర్జాతీయ వాణిజ్యం కావాలని కోరుకుంటున్నాయి. ఇటీవల కజన్‌లో జరిగిన 'బ్రిక్స్' దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది.మ పెత్తనం వల్లే ఇటువంటి ఆకాంక్షలు తలెత్తుతున్నాయని అమెరికన్ ప్రభుత్వం సైతం గుర్తించింది. అమెరికన్ ఆర్థిక శాఖ మంత్రి జేనెట్ యె÷-లలెన్ జులైలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 'అమెరికా ఆంక్షలు ఎన్ని ఎక్కువ దేశాల మీద విధిస్తే అన్ని ఎక్కువ దేశాలు అమెరికన్ డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలని కోరుకుం టాయి.' అన్నారు. తన అడుగులకు మడుగులొత్తేలా ఒత్తిడి చేయడానికి అమెరికా ఆంక్షల బెదిరింపును వాడుకుంటోందని యె÷-లలెన్ చెప్పకనే చెప్పారు. అలా బెదిరింపులలకు బలౌతున్న దేశాల సంఖ్య పెరుగుతున్న సంగతినీ అంగీకరించారు. అలా ఏకపక్షంగా ఆంక్షలు విధించడం ద్వారా పెత్తనాన్ని చెలాయించేందుకు పూనుకోవడం వలన పరస్పర విరుద్ధ ఫలితాలు వస్తాయి. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు వాటి ప్రభావమూ గట్టిగా ఉంటుంది, ఆ ఆంక్షలు మొత్తం వ్యవస్థకూ ముప్పు తెచ్చిపెట్టవు. అదే అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు మొత్తం వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా



పేదరికంలోకి దిగజారిపోతున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అందుచేత ఎదురు తిరిగే దేశాల సంఖ్య రానున్న కాలంలో ఇంకా పెరిగే అవకాశా లున్నాయి. వాటి మీద ఆంక్షలూ పెరుగుతాయి. అప్పుడు ఈ డాలర్ పెత్తనమే వద్దనే దేశాల సంఖ్యా పెరుగుతుంది. డాలర్‌ను అంతర్జాతీయ మారకపు సాధనంగా ఉపయోగించడం వలన అమెరికా దానిని అడ్డం పెట్టుకుని వివిధ దేశాల మెడలు వంచి వాటిపై తన పెత్తనాన్ని చెలాయించడం వల్లనే ఇలా జరుగుతోంది. అందుచేత డాలర్ మారకపు కరెన్సీగా ఉండడం అనేది అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది ఎంత డొల్ల వాదనో స్పష్టంగా తేలుతోంది.డాలర్ ఈ విధంగా పెత్తనం చెలాయించగలగడానికి ఒక కారణం 1970 దశకంలో అమెరికాకు, చమురు ఉత్పత్తి దేశాలకు నడుమ కుదిరిన ఒప్పందం. ఆ ఒప్పందాన్ని సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కుదుర్చుకున్నారు. దాని ప్రకారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను డాలర్‌లనో నిర్ణయిస్తారు. ఆ డాలర్లలోనే ఆ చమురు వ్యాపారం సాగుతుంది. చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలర్ ప్రాధాన్యత ఒక్కసారి పెరిగింది. ముడి చమురుకు ఇటువంటి ప్రాధాన్యత ఉంది కనుకనే ఇటీవల పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధిం చాక వాటి నుండి తట్టుకోడానికి రష్యా తన ముడిచమురు కొనుగోలు చేసేవారు రూబుళ్లలోనే చెల్లింపులు చేయాలని నిబంధన విధించింది. అయితే, 1970 దశకంలో కుదిరిన ఆ ఒప్పందం ఒక్కటే డాలర్ ఆధిపత్యం నేటికీ కొనసాగడానికి కారణం కాబోదు. డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వ్యాపారం జరగాలన్న భావననే జేనెట్ యె÷-లలెన్ మొదట్లో తేలికగా కొట్టిపారేశారు. కాని ఇప్పుడు ఆమె ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవలసి వస్తోంది. ఇప్పుడు ట్రంప్ డాలర్ పెత్తనాన్ని కాదనుకుంటున్న దేశాలను బెదిరించడానికి పూనుకుంటున్నాడు.

అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై సుంకాన్ని వందశాతం పెంచుతానంటూ రంకెలు వేస్తున్నాడు. అంటే డాలర్ పెత్తనం ఎలాగైనా కొనసాగడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం తన శక్తిని వినియోగిస్తోందన్నమాట. ఇటువంటి బెదిరింపుల ప్రభావం బలంగానే ఉంటుంది. ఎందుకంటే డాలర్ ప్రమేయం లేకుండా వ్యాపారం చేసుకోవడం అనేది ఒక్క పట్టున సాధ్యపడేది కాదు. ఈలోపున అమెరికాకు ఆ దేశాలు చేసే ఎగుమతులు కుదించుకు పోతే అప్పుడు ఆ దేశాల దగ్గరుండే డాలర్ నిల్వలు మరీ వేగంగా హరించుకుపోతాయి. అప్పుడు ఆ దేశాలు మరింతగా ఇబ్బందుల పాలౌతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు. కాని ఇప్పటికే ఆ దేశాలు ఐ.ఎం.ఎఫ్, లేదా ప్రపంచబ్యాంక్ దగ్గర రుణాలు పొంది వుంటే ఆ రుణాలకు చెల్లించవలసిన వాయిదాలు డాలర్ల రూపంలోనే చెల్లించాలి. ఆ డాలర్ల నిల్వలు హరించుకుపోతే అప్పుడు ఆ దేశాలు రుణ ఎగవేతదారులుగా నిలబడవలసి వస్తుంది. దానివలన కొత్త షరతులను భరించవలసి వస్తుంది. అందుచేత ట్రంప్ ప్రకటిస్తున్న హెచ్చరికలను సీరియస్‌గానే తీసుకోవాలి. ఉదారవాద ఆర్థికవేత్తలు ఎంతో సౌమ్యంగా చిత్రించే సామ్రాజ్యవాదపు ఆధిపత్య రూపం కాస్తా ఇప్పుడీ ట్రంప్ బెదిరింపులతో పూర్తిగా బయటపడి పోయింది! అయితే ఈ బెదిరింపులను ఎదుర్కొనే దేశాలు డాలర్ పెత్తనం నుండి బయటపడవలసిన అవసరాన్ని మరింతగా గుర్తించడానికే ఈ బెదిరింపులు తోడ్పడతాయి. డాలర్-రహిత అంతర్జాతీయ వ్యాపారం పుంజుకోడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. ఈ సంగతి కజన్ శిఖరాగ్ర సమావేశానికీ తెలుసు. ట్రంప్ బెదిరించగానే భారత దేశంతో సహా పలు దేశాలు తమకు ఈ డాలర్-రహిత వాణిజ్యం పట్ల ఆసక్తి లేదంటూ ప్రకటించాయి.

# జమిలితో దేశాభివృద్ధికి బాటలు

## తరచూ ఎన్నికలతో ప్రజల్లో విసుగు

## మాజీ రాష్ట్రపతి కోవింద్ వ్యాఖ్య

**కోల్‌కతా,డిసెంబర్17తెలుగు వెలుగు :**

జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు కనక దేశాభివృద్ధికి దోహదపడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కోల్‌కతాలో ఓ ఆదివాసి సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారని, తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదన్నారు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో కోవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'జమిలి ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత.. ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది' అని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు.ఎన్నికల ఈ పక్రియకు ఏకకాల ఎన్నికలు మరింత ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు. నేతలు ఏటా ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఇలా ప్రతిసారి ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఓటర్లు కూడా విముఖత చూపిస్తారని చెప్పారు. జమిలి నివేదికపై మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమైన విషయాన్ని కోవింద్ గుర్తుచేసుకున్నారు. మొత్తంగా వీటికి సంబంధించి 18వేల పేజీల నివేదిక ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒకే ఒక్క మౌజ్ క్లిక్‌తో వాటన్నింటినీ చూడొచ్చన్నారు.



# ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 తెలుగు వెలుగు :**

దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4 ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690